AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 170 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 29-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




జమ్ము కశ్మీర్‌లో 'ఆపరేషన్ మహాదేవ్'



ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.2 లక్షల రుణం

## గ్రీస్‌లో కార్చిచ్చు విధ్వంసం

గ్రీస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తోంది. వారంరోజులకు పైగా కొనసాగుతున్న మంటలతో వేలాది ఇళ్లు ధ్వంసం అయ్యాయి.



ఏథెన్స్: గ్రీస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తోంది. వారంరోజులకు పైగా కొనసాగుతున్న మంటలతో వేలాది ఇళ్లు ధ్వంసం అయ్యాయి. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఏథెన్స్ శివారు ప్రాంతం క్రియోనేరిలో మరో కార్చిచ్చు చెలరేగింది. ఇప్పటికే అనేక ప్రాంతాలను మంటలు చుట్టుముట్టగా.. క్రియోనేరిలోని కార్చిచ్చు వేలాది మందిని మిగతా 2లో

## ఆకలి చావులను అరికట్టండి'

గాజా స్ట్రిప్‌లో అంతకంతకూ పెరుగుతున్న మానవతా సంక్షోభం మధ్య అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు.



గాజా: గాజా స్ట్రిప్‌లో అంతకంతకూ పెరుగుతున్న మానవతా సంక్షోభం మధ్య అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పెద్ద సంఖ్యలో ప్రజలను పార్టీలో చేర్చాలి"



- వైసీపీని, ఆ పార్టీ నేతలను ఏమనాలో అర్థంకావడంలేదన్న నాగబాబు
- జనసేన కార్యకర్తలు వైకాపా అరాచకాలపై పోరాటం చేయాలని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. మిగతా 2లో

సింగపూర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా 10 వేల కుటుంబాలు నివసించే బిడదారి ఎస్టేట్‌కు చంద్రబాబు వెళ్లారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ హౌసింగ్ విశిష్టతలను సింగపూర్ అధికారులు ఆయనకు వివరించారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దింది. సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో సీఎం బృందం భేటీ అయింది.

## బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం

# చాలా గొప్పగా ఉంది

**సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో సీఎం బృందం భేటీ**

**హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై చర్చ**

**అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలి**

సింగపూర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా 10 వేల కుటుంబాలు నివసించే బిడదారి ఎస్టేట్‌కు చంద్రబాబు వెళ్లారు.సిటీ ఇన్ ఎ గార్డెన్ హౌసింగ్ విశిష్టతలను సింగపూర్ అధికారులు ఆయనకు వివరించారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దింది. మిగతా 2లో




## దేశంలో చాలామంది పన్నులు ఎగ్గొట్టినవారు





- కూటమి ప్రభుత్వం పీ-4 పరుతో టీచర్లను వేధించడం సరికాదని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.
- ఉద్యోగులకు ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వకుండా ఒకవైపు వేధిస్తున్నారని, మరొకవైపు టీచర్లు కూడా పీ-4 కింద పేదలను దత్తత తీసుకోవాలంటున్నారని మండిపడ్డారు.

## 54 మంది మృతికి కారణమైన యాజమాన్యంపై

# క్రిమినల్ కేసు పెట్టాలి'

సిగాచి బాధితులకు న్యాయం జరిగేవరకు బీఆర్ఎస్ పోరాటం తీవ్ర విషాదం నింపిన సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కోటి పరిహారం ఇవ్వకుంటే కలెక్టరేట్ కార్యాలయం ఎదుటే టెంట్ వేసి ఆందోళనకు దిగుతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేవరకు టెంట్ తీయమని బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.



తీవ్ర విషాదం నింపిన సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కోటి పరిహారం ఇవ్వకుంటే కలెక్టరేట్ కార్యాలయం ఎదుటే టెంట్ వేసి ఆందోళనకు దిగుతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేవరకు టెంట్ తీయమని బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. సిగాచీ బాధితులకు న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబాలతో మిగతా 2లో

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు.

ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు.

హైదరాబాద్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు.

సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు.

కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు.

కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు.

## గత సర్కార్ చేసిన

# తప్పులను సరిదిద్దుతున్నాం

**ఆ నిధులు పక్కదారి పట్టించారు..**

**ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి**

**ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవు**

**ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దు**



గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో మంత్రి మిగతా 2లో

## 42 % బీసీ రిజర్వేషన్లలో 10% ముస్లింలకు పంచుతామంటే యుద్ధమే'



- 42 % బీసీ రిజర్వేషన్ లలో 10% ముస్లింమైనారిటీలకు పంచుతామంటే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని బీజేపీ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు,ఎంపీ డీకే అరుణమ్మ హెచ్చరించారు.
- ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో వేలాదిమంది నిరుద్యోగులకు నోటిఫికేషన్ల కొరకు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు.
- కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

42 % బీసీ రిజర్వేషన్ లలో 10% ముస్లింమైనారిటీలకు పంచుతామంటే రాష్ట్ర ప్రభుత్వంపై మిగతా 2లో

## పోలవరాన్ని 45.72 మీటర్ల ఎత్తు పెంచాలి

**రాయలసీమ, ఉత్తరాంధ్రకు అన్యాయం జరుగుతుంది**

రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ మార్పు కనిపించడం లేదని, ఏపీ రాష్ట్రంలో అప్పుల అధికం అవుతున్నాయని అభివృద్ధి శూన్యం అని, పోలవరం ఎత్తు పెంచకపోతే రాయలసీమ, ఉత్తరాంధ్రకు అన్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు.



అనంతపురం : రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ మార్పు కనిపించడం లేదని, ఏపీ రాష్ట్రంలో అప్పుల అధికం అవుతున్నాయని అభివృద్ధి శూన్యం అని, పోలవరం ఎత్తు పెంచకపోతే రాయలసీమ, ఉత్తరాంధ్రకు అన్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు.కూటమి నేతలు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పారని మిగతా 2లో

## పిల్ల సైకోల దుష్ప్రచారం

# శ్రుతి మించుతోంది

ఇప్పటికీ జగన్ మారలేదు... కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నారు: పల్లా శ్రీనివాసరావు

పిల్ల సైకోల తీరు శ్రుతి మించుతోందని ఆగ్రహం

ప్రజలు చెప్పినా వీళ్ల బుద్ధి మారడంలేదని విమర్శలు



అమరావతి: ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. మిగతా 2లో

## వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలి



- వైకాపా హయాంలో రాష్ట్ర ఖజానా, ఆస్తులను ఆ పార్టీ నేతలు దోచుకున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు.
- మద్యం కుంభకోణంలో భారీగా అవినీతి జరిగిందని చెప్పారు.

తుని : వైకాపా హయాంలో రాష్ట్ర ఖజానా, ఆస్తులను ఆ పార్టీ నేతలు దోచుకున్నారని మిగతా 2లో

# గ్రీస్‌లో కార్చిచ్చు విధ్వంసం

ప్రమాదంలో పడేసింది. ఏథెన్స్‌కు ఈశాన్యంగా దాదాపు 20 కి.మీ దూరంలో ఉన్న క్రియోనేరిని ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలు, పొడి పరిస్థితులు, బలమైన గాలులతో మంటలు మరింత తీవ్రమవుతున్నాయి. గ్రీకు జర్నలిస్ట్ ఎవాంజెలో సిప్సాస్ ఎక్స్‌లో షేర్ చేసిన వీడియోలో వినాశకరమైన కార్చిచ్చు దృశ్యాలు కనిపించాయి. ఏథెన్స్‌కు ఉత్తరాన కేవలం 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న సమీపంలోని మరో గ్రామంలో పేలుళ్లు సంభవించాయి. ఆ ప్రాంతంలో కర్మాగారాలు ఉండటంతో మరింత ప్రమాద భయాలు మరింత పెరిగాయి. హెలికాప్టర్ల ద్వారా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. క్రీట్, ఎవియా, కైథెరా దీవులలో మరో మూడు ప్రధాన కార్చిచ్చులు చెలరేగాయి.

# ఆకలి చావులను అరికట్టండి’

గాజాలో ఆకలి చావులను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గాజాలో సంక్షోభానికి శాశ్వత పరిష్కారం.. ఇజ్రాయెల్ బందీలను వెనక్కి తీసుకురావడం, ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలను నిలిపివేయడం జరగాలని ఒబామా పేర్కొన్నారు. ఆకలితో అక్కడి అమాయక ప్రజలు చనిపోతున్నారని, దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఒబామా పేర్కొన్నారు.గాజా స్ట్రిప్‌లోని బాధితులను కలుసుకునేందుకు, వారికి సహాయం చేసేందుకు అనుమతులు ఉండాలన్నారు. వారికి ఆహారం, నీటిని దూరంగా ఉంచడం సమర్థనీయం కాదన్నారు. మరోవైపు గాజాలో పోషకాహార లోపం ఆందోళనకర స్థాయికి చేరుకున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (హూ) ఆదివారం హెచ్చరించింది. వారికి అందే సహాయాన్ని ఉద్దేశపూర్వకంగా నిరోధించడం కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారు.

## 42 % బీసీ రిజర్వేషన్లలో

## 10% ముస్లింలకు పంచుతామంటే యుద్ధమే’

యుద్ధం చేస్తామని బీజేపీ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు,ఎంపీ డీకే అరుణమ్మ హెచ్చరించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు,ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ..ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో వేలాదిమంది నిరుద్యోగులకు నోటిఫికేషన్ల కొరకు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ కాలేజీలలో గంజాయి,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను విచ్చలవిడిగా వాడుతూ, యువత పెడదారి పడుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడం లో విఫలంకావడంతో రాష్ట్రాన్ని మాదకద్ర వేల తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు.

## వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలి

తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మద్యం కుంభకోణంలో భారీగా అవినీతి జరిగిందని చెప్పారు.కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరం పీఏసీఎస్ అధ్యక్ష, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడిగా పోలిశెట్టి రామలింగేశ్వరరావు, సభ్యులుగా దారకొండ వెంకటరమణ, అనిమిరెడ్డి మల్లిబాబుతో యనమల ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.“వైకాపా హయాంలో దోచుకున్న సొమ్మును రికవరీ చేసి పేదలకు పంచాలి. ఎవరు చేసిన తప్పులకు వాళ్లే పతనమవుతారు. జగన్ కక్షతో చంద్రబాబును జైల్లో పెట్టడం వల్లే కూటమి ఏర్పడింది. వైకాపా హయాంలో అన్ని రంగాలు విధ్వంసమయ్యాయి. అప్పులు ఎవరి వల్ల పెరిగాయో చర్చకు రమ్మన్నా స్పందించడం లేదు. ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. కూటమి నేతలు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో ఎదుర్కోవాలి” అని యనమల రామకృష్ణుడు పిలుపునిచ్చారు.

# ‘విద్యార్థుల భవిష్యత్తు మా బాధ్యత’

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని ఉయ్యాలవాడ మహాత్మా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 110 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, సంస్కృతిక పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే గుచ్చుకుల్లా రాజేశ్వరితో కలిసి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు శృతి, మమత, దీపికలను, పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థినులకు ఉత్తమ వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు మంత్రి ఆదేశించారు. విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి, ప్రభుత్వం వారి పిల్లల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వహిస్తుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఉయ్యాలవాడ లో ఉన్న మహాత్మ జ్యోతిబా గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల వంటగది, పరిసరాలను వంట సామాగ్రిని, ఆహార పదార్థాలను పరిశీలించారు.

## సంపద సృష్టి ఏమైపోయింది.. ఇప్పుడు టీచర్లపై పడ్డారా?’

కూటమి ప్రభుత్వం పీ-4 పరుతో టీచర్లను వేధించడం సరికాదని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వకుండా ఒకవైపు వేధిస్తున్నారని, మరొకవైపు టీచర్లు కూడా పీ-4 కింద పేదలను దత్తత తీసుకోవాలంటున్నారని మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన చంద్రశేఖర్‌రెడ్డి.. ‘ ఉద్యోగులకు ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వకుండా ఒకవైపు వేధిస్తున్నారు. మరోవైపు టీచర్లు కూడా %జూ%4 కింద పేదలను దత్తత తీసుకోవాలంటున్నారు. అసలు జీతాలే సరిగ్గా ఇవ్వకుండా మళ్ళీ దత్తత తీసుకోవటం ఏంటి?, ఎన్నికలలో గెలుపు కోసం సంపద సృష్టిస్తానంటూ చెప్పి ఇప్పుడు టీచర్లను దత్తత తీసుకోమనటం అన్యాయం. పారిశ్రామిక వేత్తలు, సంపన్నులతో దత్తత కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఇప్పుడేమో టీచర్లనే తీసుకోమని కలెక్టర్లతో చెప్పిస్తున్నారు. బలవంతంగా దత్తత తీసుకోమని బెదిరించడం అన్యాయం. పరిపాలనా విధానాన్ని సర్వ నాశనం చేయటానికే ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తోంది. దేశంలో చాలామంది పన్నులు ఎగ్గొట్టినవారు ఉన్నారు.

## మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు

జనసేన కార్యకర్తలు వైకాపా అరాచకాలపై పోరాటం చేయాలని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. సీతంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కూటమి ప్రభుత్వం సమన్వయంతో సమర్థంగా పరిపాలిస్తోందని చెప్పారు. చిన్నచిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుందని పేర్కొన్నారు.“నేను ఉత్తరాంధ్రలోనే ఉంటాను. నెలలో ఐదు నుంచి పది రోజుల పాటు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను కలుస్తాను. దామాషా ప్రకారం జనసేనకు నామినేటెడ్ పదవులు వస్తాయి.

## జమ్ము కశ్మీర్‌లో ‘ఆపరేషన్ మహదేవ్’.

జమ్ము కశ్మీర్‌లో సోమవారం జరిగిన ‘ఆపరేషన్ మహదేవ్’లో పహల్గామ్ ఉగ్రదాడితో సంబంధం ఉన్న ముగ్గురు తీవ్రవాదులను భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ విషయాన్ని సైన్యం ధృవీకరించిందని ఆలిండియా రేడియో వెబ్‌సైట్ వెల్లడించింది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. వారి కోసం నెల రోజుల నుంచి భద్రతా బలగాలు గాలిస్తున్నాయి.ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా బలగాలు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయగా, దాచిగామ్ అడవుల్లో రెండు రోజుల క్రితం అనుమానాస్పద కమ్యూనికేషన్లను గుర్తించాయి. స్థానిక సంచార జాతులకు చెందిన వారు కూడా ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందించారని భద్రతా బలగాలు తెలిపాయి.దీంతో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందం ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. స్థావరంలో ఐదు నుంచి ఏడుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో లిడ్వాస్ ప్రాంతంలో తొలిసారి ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని ‘చినార్ కోర్’ (కశ్మీరీ వ్యాలీ మిలిటరీ ఆపరేషన్స్ నిర్వహించే) సామాజిక మాధ్యమ వేదికగా ధ్రువీకరించింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.2 లక్షల రుణం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ‘ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం’ లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులకు రుణం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4,16,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారులకు అందించాల్సిన రూ.5 లక్షలను విడతల వారీగా విడుదల చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తోంది. అయితే, ఈ పథకానికి ఎంపికైనప్పటికీ పునాది నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటే రుణం అందజేస్తోంది.

# గత సర్కార్ చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం

సీతక్క మీడియాతో మాట్లాడారు.ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.మాసబ్ ట్యాంక్‌లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో 7వ గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రూనాయక్, ఎంపీ గోడెం నగేష్, ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, వంతెనలు అవసరమని అన్నారు. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడం వల్ల చాలామంది గర్భిణులు ప్రసవ వేదనను అనుభవించారని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికి మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియాలు వెనకబాటుతో మగ్గిపోతాయని తెలిపారు. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారి అభివృద్ధికే ఖర్చు చేయాలని సూచించారు. గిరిజనుల్లో చాలామందికి ఉండటానికి ఇండ్లు కూడా లేవని.. కాబట్టి ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామని సీతక్క తెలిపారు.రాష్ట్రంలో గిరిజన సంక్షేమం విషయంలో లోపాలు ఉన్నాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఐదేళ్ల తర్వాత గిరిజన సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కానీ, బీఆర్ఎస్ సర్కార్ ఈ సమావేశాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎస్టీల కష్టసుఖాలను చర్చించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమానికి అందరూ తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. అన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికి మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేసే పనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కానివ్వబోమని మంత్రి అడ్లూరి లక్షణ్ అన్నారు.

# ఏపీ, అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలి

సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో సీఎం బృందం భేటీ అయింది. పట్టణ, నగర ప్రాంతాల్లో నాణ్యమైన నివాస గృహాల నిర్మాణంపై వారు చర్చించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా చేస్తున్న నిర్మాణాలపై సింగపూర్ అధికారులు వివరణ ఇచ్చారు.సింగపూర్ అర్బన్ రీడెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో సీఎం బృందం భేటీ అయింది. ప్రపంచ బ్యాంకు అధికారులతోనూ సమావేశమయ్యారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలను సీఎం పంచుకున్నారు. ఏపీలో అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై సమావేశంలో చర్చించారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందని సీఎం అన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా చేపట్టిన అర్బన్ ప్రాజెక్టు అద్భుతంగా ఉందన్నారు. ఉత్తమ విధానాలు, అనుభవాలను ఉపయోగించి కొత్త నగరం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏపీ, అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని చంద్రబాబు తెలిపారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో రెండో రోజు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో భేటీ అయ్యారు.గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై వారు చర్చించారు. రికార్డులు సరిచేసేందుకే సింగపూర్ వచ్చానని మంత్రి టాన్ సీ లెంగ్‌కు సీఎం స్పష్టం చేశారు. సింగపూర్‌పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్‌షిప్ నిర్మించినట్లు తెలిపారు. నవంబరులో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని టాన్ సీ లెంగ్‌ను కోరారు. సింగపూర్‌ను చూసే హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీకి చెందిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటులోనూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించడంలో సహకరించాలని కోరారు.గ్రీన్ ఎనర్జీ, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ తెలిపారు. గృహ నిర్మాణ రంగంలోనూ ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధమని తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ టూర్ బిజీగా కొనసాగుతోంది. అమరావతిని అభివృద్ధి చేసేందుకు అక్కడి స్కూళ్లు, ప్రాజెక్టులను ముఖ్యమంత్రి టీమ్ పరిశీలిస్తోంది.ఇందులో భాగంగా ఈ రోజు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్ట్ సందర్శన అనంతరం సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును పరిశీలించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌తో మాట్లాడారు. వినోదం, పర్యాటకం కోసం కాకుండా అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేసేలా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రపంచస్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్ ప్రయత్నిస్తోందని సీఎంకు స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చెప్పారు. ఉన్నత ప్రమాణాలు.. అత్యున్నత పని తీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకుని స్పోర్ట్స్ స్కూల్ నడుపుతున్నామని సీఎంకు పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని స్పష్టం చేశారు. జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో ఇలాంటి స్కూళ్లు పని చేసేలా తీర్చిద్దామని సీఎం చంద్రబాబుకు పాఠశాల ప్రిన్సిపల్ వెల్లడించారు.విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు వెల్లడించిన సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్.. క్రీడా విభాగం, విద్యాశాఖల నుంచి ఈ తరహా స్పోర్ట్స్ స్కూళ్లకు నిధులు సమకూరుస్తున్నాయని చెప్పారు.

# 54 మంది మృతికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలి’

హరీశ్ రావు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ ను కలిశారు. ఘటనలో మృతి చెందిన వారి డెడ్ బాడీలు అప్పగించడంలో, పరిహారం అందించడంలో వైఫల్యంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నదని సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించినా ఒక్కరికి అందలేదన్నారు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉందని చివరకు బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు.నెల గడిచినా ఎంత మంది చనిపోయారు, ఎంత మంది క్షతగాత్రులు అధికారికంగా వెల్లడించలేదని హరీశ్ రావు విమర్శించారు. చనిపోయిన వారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నదని ప్రశ్నించారు. సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం ఉందని ఓ మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదులో స్పష్టంగా ఉందని ఎఫ్ఐఆర్ కూడా అయ్యిందని మరి ఎందుకు రేవంత్ రెడ్డి యాజమాన్యాన్ని కాపాడుతున్నారని నిలదీశారు. ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు, కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికేట్ ఎప్పుడు ఇస్తారు అని బాధితులు అడిగితే, ఎస్ ఎల్ బీ సీ ఘటనలో శవాలు కూడా రాలేదు, మీకు బూడిదైనా దొరికింది అని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షలు ఇస్తామని చెబితే, 50వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తీవ్రంగా గాయపడిన వారికి 50లక్షలు ఇచ్చి, నెల నెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీలో 2024 ఆగస్టు 20 న అనకాపల్లిలో ఓ కంపెనీ ప్రమాదం జరిగి 17 మంది మరణిస్తే, కొందరికి గాయాలు అయితే మూడు రోజుల్లో కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే 50లక్షలు, తక్కువగా గాయ పడితే 25లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు. ఢిల్లీ వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయిన చేసావా అని సీఎంను ప్రశ్నించారు.సిగాచీ పరిశ్రమలో ప్రమాదం జరిగి నెలరోజుల దాటిపోయిన కంపెనీ యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, సిగాచి పరిశ్రమతో సీఎం రేవంత్ లాలూచీ ఎందుకు పడ్డాడో అర్థం కావడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిగాచి పరిశ్రమ బాధితులతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. 54 మంది మృతికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి నెల రోజులవుతున్న ప్రమాదం కారణాలపై ముఖ్యమంత్రి రివ్యూ చేశారా అంటూ ప్రశ్నించారు.ప్రమాదంలో 54 మంది చనిపోతే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ప్రమాదంలో గాయపడినవారిని కార్పోరేట్ ఆసుపత్రులలో చేర్పిస్తే మరికొంతమంది ప్రాణాలు దక్కేవని, కానీ ఇక్కడ ఉన్న మామూలు ఆసుపత్రుల్లో చర్పించడం వల్ల చికిత్స పొందుతూ కార్మికులు చనిపోయారని విమర్శించారు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో వైఫల్యం చెందారని, సీఎం రేవంత్ ప్రకటించిన కోటి రూపాయలు నెల రోజులైనా ఇవ్వలేదని ఆరోపించారు. తూ తూ మంత్రంగా ప్రభుత్వ తీరు ఉందని, 8 మంది ఆచూకీ లేకపోతే బూడిద తీసుకువెళ్లి అంత్యక్రియలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా ఎస్ఎల్ బీసీ టన్నెల్ కూలి 150 రోజులవుతున్న ఆరుగురు లోపలే ఉన్నారని, వారి శవాలను కూడా ఇవ్వలేదన్నారు. కానీ అక్కడికి మంత్రులు వెళ్లి చేపల పులుసు చేసుకుని తిన్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాల్లో అయోమయం నెలకొందని, బాధిత కుటుంబాల్లో కొందరికి రూ. 15లక్షలు, మరికొందరికి రూ.10 లక్షలు, ఇంకొంత మందికి లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఆచూకీ లేని వారికి డెత్ సర్టిఫికెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, బాధిత కుటుంబాలకు ఎప్పుడు ఎక్స్ గ్రేషియా ఇస్తారో క్లారిటీ లేదన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి రూ. కోటి, తీవ్రంగా గాయపడ్డ వారికి 50 లక్షలు ఇచ్చి నెల నెలా జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలో మృతిచెందిన వారు ఎందరు...? గాయపడ్డ వారు ఎందరు..? అధికారిక ప్రకటన లేదని, ఎవరెవరికి ఎంత పరిహారం ఇచ్చారో ప్రభుత్వం చెప్పడం లేదన్నారు. చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి 50లక్షలు, తక్కువగా గాయపడితే 25లక్షలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అందరికి డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ ఐ ఆర్ కాపీలు ఒక పోల్డర్ లో పెట్టి కుటుంబ సభ్యులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మానిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు మఠం బిక్షపతి, ఎర్రోళ్ల శ్రీనివాస్, శివకుమార్, కాసాల బుచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోంది

పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.ప్రముఖ కంపెనీలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. తన ఐదేళ్ల పాలనలో ఏపీ భవిష్యత్తును నాశనం చేసిన జగన్... ఇప్పుడు రాష్ట్రానికి దిగ్గజ కంపెనీలు రాకుండా అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి వస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పిల్ల సైకోల దుష్ప్రచారం శ్రుతి మించుతోందని అన్నారు. తమ కుంభకోణాల భాగోతాలను కప్పిపుచ్చుకోవడం వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు చెప్పినా వీళ్ల బుద్ధి మారడం లేదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమం చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.

1990ల్లో తాను కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఎంతగానో శ్రమించినట్టు చెప్పుకొచ్చారు. తీరా, పార్టీ అధికారంలోకి వచ్చాక.. పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి బాధ్యతలను ఇవ్వలేదని ఖర్గే గుర్తు చేసుకున్నారు.కర్ణాటకలోని బేలిమఠంలో ఆదివారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని స్థాయి నుంచి ఏఐసీసీ అధ్యక్ష పదవి వరకు దేనికీ తాను ప్రయత్నించలేదని, పార్టీయే అవకాశం ఇచ్చిందన్నారు. నేను ఎప్పుడు పదవుల కోసం పరుగులు తీయలేదు. 1999లో కర్ణాటకలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాను శ్రమించినా, పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి బాధ్యతలను ఎస్.ఎం.కృష్ణకు అప్పగించిందని గుర్తుచేసుకున్నారు.

# చంద్రబాబు పాలనలో మార్పు ఏది?

ఇప్పుడు మళ్లీ అమలు చేయ డంలో అర్థం ఏంటని ఆయన ప్రశ్నించారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ తో కలసి కె.రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రిని, హెూం మంత్రి ఫైనాన్స్ మంత్రులను కలిసి అర్జీలు ఇచ్చేందుకే కాలం సరిపోతుందన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన ఎటువంటి మార్పు లేదని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏ విధంగా వారికి పరిపాలించాడో అదే విధానాలను అవలంబిస్తున్నా రన్నారని ఆరోపించారు. విభజన హామీలు, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కడప స్టీల్ ప్లాంట్ల గురించి వీటిపై ఏమీ మాట్లాడడం లేదన్నారు. వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి జిందాల్ అంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు జిందాల్ అంటున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ను పక్కాగా ప్రవేట్ అప్పగిస్తుంటే దానిని ఆపలేకపోతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 4 వేలు మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడంతోపాటు 1,400 మంది పర్మినెంట్ కార్మికులకు వీఆర్ఎస్ ఇచ్చి పంపిం చడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మా ణాన్ని 45.72 మీటర్ల ఎత్తు నిర్మాణం జరిగితేనే పూర్తిస్థాయిలో నీటిని వినియోగించడం జరుగు తుందన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు నీరు అందించడం వీలుంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఒక సంవత్సర కాలంలో రూ.1.50లక్షల కోట్లు అప్పులు చేయ డం జరిగిందన్నారు. ఒక అమరావతి రాజధాని నిర్మాణం కోసం 31వేల కోట్లు అప్పు చేశారని మరో రూ.31వేల కోట్లు అప్పులు తేవడానికి సిద్ధమ య్యారన్నారు. సింగపూర్ ఢిల్లీ పర్య టనలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారా లేక అప్పుల్లోకి తీసుకు పోతున్నారో విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. అధికారంలోకి రాక ముందు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగల గొట్టాలని చెప్పిన పెద్దమనిషి అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగిస్తు న్నారని దుయ్యబట్టారు. మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు గత ప్రభుత్వం దోపిడీ చేశారని కూటమి ప్రభుత్వం చెబుతున్నారు. 12 మందిపై కేసులు పెట్టారు. అరెస్టు చేసిన వారిపై నిజాలను నిగ్గు తేల్చకుండా సిట్, కేంద్ర దర్యాప్తు సంస్థల పేరుతో కాలగర్భంలో కలిపేస్తారని ప్రజలు అను కుంటున్నారన్నారు. నిజాలను నిగ్గు తేల్చి ప్రజా ధనాన్ని రికవరీ చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా సిపిఐకార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, అనంతపురం నగరసిపిఐ కార్యదర్శి ఎన్. శ్రీరాములు పాల్గొన్నారు.లోక్‌సభలో ‘ఆపరేషన్ సిందూర్’ చర్చను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదట ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతంగా చేపట్టిన సైన్యానికి అభినందనలు తెలిపారు. పహల్గాం టెర్రర్ అటాక్‌కు బదులుగా తాము ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టామని తెలిపారు. దేశ ప్రజలను రక్షించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. మతం పేరును అడిగి మరీ పర్యాటకులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపారని ఫైర్ అయ్యారు.

## గర్ల్స్ కళాశాల కు వసతి గృహం దగ్గరలోనే ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గర్ల్స్ కళాశాల విద్యార్థులు సబ్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ...





**జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆదోని పట్టణం లో ఉన్నటువంటి గర్ల్స్ కళాశాల ఆవరణలోనే వసతి గృహం ఏర్పాటు చేయాలని %ఇూఖీ% విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.. అలాగే గర్ల్స్ కళాశాల విద్యార్థులు కళాశాల నుండి హాస్టల్ కు వెళ్లాలంటే రాను పోను రెండు కిలోమీటర్ల అవుతుంది.. కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది....గతంలో అధికారులకు తెలియజేస%శీ%... ఇప్పటివరకు కూడా పట్టించుకోలేదు... కనీసం ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే గర్ల్స్ కళాశాలకు దగ్గర్లోనే హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలని, కోరుతున్నాము.. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ ద్వారా హాస్టల్స్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించడం సరికాదని %ఇూఖీ% విద్యార్థి సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము... పి-4 తో ఇవి ప్రైవేట్ పరమవ్వడం కానీ మూసివేతకు గానీ దారి తీస్తాయని, అటువంటి ఆలోచనను విరమించుకోవాలని %ఇూఖీ% విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాము... ఇప్పటికే రాష్ట్రంలో వసతి గృహ సమస్యలు చాలా చోట్ల ఉన్నాయి.. ఇప్పటివరకు కొనసాగుతున్న ప్రభుత్వ వసతి గృహాలను పి-4 ద్వారా అభివృద్ధి పేరుతో ప్రైవేట్ పరం చేస్తే పెద్ద ఎత్తున విద్యార్థులంతా సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగేందుకు సిద్ధమవుతామని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా మరొక్కసారి అధికారులకు తెలియజేస్తా ఉన్నాము.

## ఎమ్మెల్యే కాకర్లపై నిందలు వేస్తే సహించేది లేదు

జలదంకి మండలం టిడిపి నేతలు



**కావలి, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి ఎమ్మెల్యే కు జలదంకి మండల%శీ% చింతలపాలెంలోని మామిడి తోటలకు సంబంధించి ఎలాంటి సంబంధం లేకపోయినా కొందరు అతనిపై నిందలు వేస్తున్నారని. అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తీవ్ర పరిణామాలు ఉంటాయని జలదంకి మండల టిడిపి నేతలు పేర్కొన్నారు. సోమవారం కావలి జర్నలిస్ట్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరు జిల్లా ధర్మాజీగూడే కి చెందిన గారపాటి సదాశివరావుకు , కృష్ణాజిల్లా నాగాయాలంకకు చెందిన తలసిల నరసింహారావుకు చింతలపాలెం గ్రామంలో మామిడి తోటల ఉన్నాయన్నారు. వారిద్దరు గత కొన్ని సంవత్సరాలుగా పలు వ్యాపారాలు చేశారు. అలాగే వారికి పలు ఆర్థిక లావాదేవులు ఉన్నాయని. వాటి విషయంలో వారు పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకుని ఉన్నారని వారిద్దరికీ ఎన్ని ఎకరాల మామిడి తోటలో ఉన్నాయో తమకు తెలియదన్నారు. అయితే సదాశివరావు తన తోటలో ఆక్రమించేందుకు ఎమ్మెల్యే సహకరిస్తున్నాడని అసత్య ఆరోపణ చేశారని అన్నారు. వారి లావాదేవీలకు మా ఎమ్మెల్యే టీడీపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల టిడిపి నేతలు జై చంద్ర రెడ్డి, మధుమోహన్ రెడ్డి, పునూరు భాస్కర్ రెడ్డి, అప్పలనాయుడు,కంచర్ల వినోద్ నాయుడు, రోసి రెడ్డి, మునగాల వెంకటేశ్వర్లు రెడ్డి,జాజుల శివరామయ్య, సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్, మందపల్లి మదన్ యాదవ్,తదితరులు పాలుగోన్నారు.

## మానవత్వం. ఔదార్యం చాటుకున్న యానాదులు యూత్ ఫెడరేషన్





**చెరుకుపల్లి మండలం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న యానాది కుటుంబాలకు బాపట్ల జిల్లా యానాది (గిరిజన) యూత్ ఫెడరేషన్ అండగా ఉంటుందని బాపట్ల జిల్లా అధ్యక్షులు రమేష్ అన్నారు. ఇటీవల చెరుకుపల్లి మండలం కావూరు గ్రామ పరిధిలోని కాలువ కట్ట పక్కన ఉన్న యానాది కాలనీలోని జయంపు శివయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో పూర్తిగా కాలిపోగా ఇంటిలోని వస్తువులు దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న రమేష్ బాధిత కుటుంబానికి యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో నిత్యవసర సరుకులు, కూరగాయలు మరియు ఆర్థిక సాయం అందజేశారు. యానాదుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న రమేష్ కృషి ఎనలేనిదని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యానాదుల యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య, జిల్లా చైర్మన్ కొమరాగిరి ప్రసాద్, మాకాని సాంబశివరావు, తలపాల రాజు మరియు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## లాకప్ రూముల్లో లిసీసీ కెమెరాలు లిపెట్టాల్సిందే లిసుప్రీం కోర్టు


అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

కస్టడీలో నిందితులపై హింసను అరికట్టేందుకు చర్యలు

సబ్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ రూమ్ వాష్ రూమ్ బయట సీసీ కేమరాలు అమర్చాలీ

మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా కాపాడేందుకు కీలక నిర్ణయం

ఆరు వారాల్లో యాక్షన్ ప్లాన్ చెప్పాలని ఆర్డర్



**నెల్లూరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** పోలీస్ స్టేషన్లో ఇంటరాగేషన్ లాకప్ రూముల్లో సీసీ కెమెరాలు పెట్టాలి సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది సిబిఐ ఎన్ఐఏ ఈడి వంటి విచారణ సంస్థల ఆఫీసుల్లోనూ సెక్యూరిటీ కెమెరాలు పెట్టాలని పేర్కొంది కస్టిడిలో నిందితులపై హింసను అరికట్టేందుకు కెమెరాలతో ముద్దాయిని విచారించే విధానాన్ని రికార్డు చేయాలని సూచించింది దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఎంట్రీ ఎగ్జిట్ ఫేసులతో పాటు అన్ని లాకప్ రూములలో కారిడార్ స్టేషన్ రిసెప్షన్ ఏరియా సబ్ ఇన్స్పెక్టర్ రూములో సబ్ ఇన్స్పెక్టర్ వాష్ రూమ్ బయట సీసీ కెమెరాలను అమర్చాలని ఆరు వారాల్లో యాక్షన్ ప్లాన్ చెప్పాలని ఆదేశాలు జారీ చేసింది

## ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో నూతన వాటర్ బోర్ ఏర్పాటు చేయడం వర్షం వ్యక్తం చేసిన టపాతోపు కాలనీవాసులు




**నార్త్ రాజుపాలెం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** గత వైసిపి ప్రభుత్వం లో నార్తు రాజుపాలెం పంచాయతీ పరిధిలోని టపా తోపు యాపిటేషన్ అక్కడ ఉన్నటువంటి వాటర్ బోర్ గత పాలకులు కొన్ని కారణాలతో తీసేశారు, కాలనీవాసులు వాటర్ కి ఎంతో ఇబ్బంది పడుతున్నారు, పంచాయతీ వాటర్ రాకపోయనా మోటార్ చెడిపోయిన ఎంతో ఇబ్బంది పడుతున్నారు, ఇటీవల శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆ కాలనీలోకి రావడంతో ఆ కాలనీకి మహర్దశ పట్టింది వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసి నూతన వాటర్ బోర్ ఏర్పాటు చేయడం జరిగింది, అంతేకాకుండా, నూతన స్మశానం ఏర్పాటు, మరియు ఇంటి పట్టాలు, దేవస్థానం నిర్మాణం ఏర్పాటు, త్రీఫేస్ విద్యుత్తు సప్లై అనేక పనులు కేవలం ఎమ్మెల్యే సహకారంతో ఇవన్నీ ముందుకు నడుస్తున్నయి,ఈ బోరుని నార్తురాజుపాలెం తెలుగుదేశం పార్టీ గ్రామం ప్రధాన కార్యదర్శి పుల్లా మోహన్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, కాలనీ వాసులు ఎంతగానో సంతోషించారు, ఎమ్మెల్యే మండల ఎంపీడీవో , అధికారులకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ధన్యవాదాలు తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో తువ్వర. ప్రవీణ్ కుమార మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మాకు జీవనాధారమైన కొండలను కాపాడుకునేందుకు మా తుది శ్వాస వదిలే వరకు పోరాడుతాం

**వరికుంటపాడు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలో, జంగంరెడ్డి గ్రామంలో సుమారు 60 నుంచి 70 కుటుంబాలు నివసిస్తున్నాయి. నాగరికతకు దూరంగా, కనీసం రోడ్డు మార్గం కూడా లేకుండా ఈ గ్రామం వెనుకబడి ఉంది. ప్రజలు తమ జీవనాధారం కోసం కొండలపైన ఆధారపడి, మూగ జీవాలను మేపుకుంటూ జీవిస్తున్నారు. అయితే, ఇప్పుడు ఈ కొండలపైన రాజకీయ నాయకుల కన్ను పడింది. జంగంరెడ్డి పల్లి గ్రామపంచాయతీలో: కనీసం రోడ్లు కూడా లేని బతుకు, కొండలపైన కన్ను జంగంరెడ్డిపల్లి గ్రామస్తులు నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నప్పటికీ, ఏ పార్టీ కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ, టీడీపీ వంటి ప్రధాన పార్టీలు తమ గ్రామంపై ఎలాంటి ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని వారు వాపోతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ, తమ అధికార సులభాల కోసం తమ జీవనాధారమైన కొండలను మైనింగ్‌కు అప్పగించడానికి సిద్ధంగా ఉండటం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కనీస ఆరోగ్య సమస్యల పరిష్కారం కూడా చూడకుండా ప్రభుత్వం ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం ఎక్కడ న్యాయమని వారు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకుల నిమ్మకు నీరెత్తిన వైఖరి గత పాలకులైన వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఎవరూ ఈ సమస్యపై ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని గ్రామస్తులు నిలదీస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కానీ, స్థానిక ఎన్నికల్లో కానీ తమ గ్రామాలపై పడి ఓట్ల కోసం అర్థించి, తమ బ్రతుకుల్లో వెలుగులు నింపుతామని చెప్పిన నాయకులు, ఇప్పుడు రోడ్డు లేకపోయినా, కనీస సౌకర్యాలు లేకపోయినా తమను గాలికి వదిలేశారని వాపోతున్నారు. ఉన్న ఊరుని, కొండల ఆధారంగా మూగ జీవాలతో బ్రతుకుతున్న తమ బతుకులను బొగ్గుపాలు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని, తమకు ఓట్లు అవసరమే కానీ, తమ జీవితాలు అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నారు. తమ జీవితాలు జీవనాధారాన్ని కోల్పోతున్నాయని,





ప్రాణాలు అర్పిస్తున్నామని చెప్పినా అర్థం కాదా అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా రాజకీయమని, ఇదేనా అనాదిగా జరుగుతున్న దుర్మార్గమని ప్రశ్నిస్తూ, ప్రజల కోసం ప్రభుత్వం ఉండాలి తప్ప, ఆ ప్రభుత్వం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే కనీస జ్ఞానం లేదా అని నిలదీస్తున్నారు.

**రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన, ప్రభుత్వ జవాబుదారీతనం**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) వాక్ స్వాతంత్ర్యం, ఆర్టికల్ 19(1)(బి) శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు మరియు ఆర్టికల్ 19(1)(సి) సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కులను ప్రసాదిస్తాయి. నిరసన ర్యాలీలు నిర్వహించడం ఈ హక్కుల పరిధిలోకి వస్తుంది. ప్రాథమిక హక్కులు ఉన్నప్పటికీ, బెదిరింపులు ఎదురయ్యాయంటే, అది ప్రజల గళాన్ని అణచివేయడానికి చేసే ప్రయత్నంగా భావించవచ్చు. దీనిపై ప్రస్తుత అధికార పక్షం జవాబు చెప్పాలని, ఎందుకంటే ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత వారిపై ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

**మైనింగ్ విధానాలు, గ్రామ పంచాయతీ తాకట్టు: తీవ్ర ఆరోపణలు**

గత ప్రభుత్వ వైఫల్యాలలో మైనింగ్ ప్రధాన భూమిక పోషించిందని, ఓడిపోవడానికి కారణమైందని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలనే ఎందుకు అవలంబిస్తోందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. "2 కోట్ల కోసం ఒక గ్రామ పంచాయతీని తాకట్టు పెట్టడం" అనేది తీవ్రమైన ఆరోపణ. ఒక గ్రామ పంచాయతీని మైనింగ్ వంటి కార్యకలాపాల కోసం తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం స్పష్టం చేయాలి. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, మరియు స్థానిక జీవనాధారాలపై మైనింగ్ వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. స్థానిక ప్రజల అంగీకారం లేకుండా ఇలాంటి ప్రాజెక్టులను అనుమతించడం సరైంది కాదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయాలపై సంబంధిత నాయకులు మరియు అధికారులు స్పష్టమైన వివరణలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం, గ్రామస్తులు ప్రజా సంఘాలను కలుపుకొని, న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అవసరమైతే, ఉన్నతాధికారులను, కోర్టులను ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. తమ బ్రతుకులను, జీవనాధారమైన కొండలను కాపాడుకోవడానికి చివరి శ్వాస వరకు పోరాడతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

# రాయితీ వరి విత్తనాలు మళ్లీ అందించాలి

మండల సిపిఐ కార్యదర్శి" ఉల్లి సూరిబాబు"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 28 (అఖండ భూమి న్యూస్):** వేసిన విత్తనాలు వాతావరణం అనుకూలించక పూర్తిస్థాయిలో వరి నారుమడులు సక్రమంగా మొలకెత్తలేదని, దీంతో మండల గిరిజన రైతులకు మరోసారి సబ్సిడీ వరి విత్తనాలు సరఫరా చేసి పూర్తిస్థాయిలో వరి సాగుకు సహకరించాలని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లిసూరిబాబు డిమాండ్ చేశారు. వరి నారుమడులు గతంలోవేసినప్పటినుండి వాతావరణం అనుకూలించకపోవడంతో కొన్నిచోట్ల నీరు లేక పూర్తిస్థాయిలో మొలకెత్తక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రిజర్వాయర్లో చెరువుల్లో నీరు చేరినప్పటికీ వరి నారు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రాయితీపై సకాలంలో వరి విత్తనాలు రైతులకు అందజేసినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే మండల వ్యాప్తంగా చాలావరకు ఈ ఏడాది వరి పంట అనేది ఉండదని దీంతో ఈ వరి పంటపై ఆధారపడిన గిరిజన, గిరిజనేతర రైతాంగం తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల అన్ని గ్రామాల్లో వివిధ రోగాలతో ప్రజలు అల్లాడుతున్నారని ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు తక్షణమే ఏర్పాటు చేయాలని తెలిపారు. లేకుంటే మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజలు రోగాలు బారిన పడి మృత్యువాత పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు దీనిపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు




## పాత కలయిక అద్భుత అనుభూతి..!

నా సహకారం మీకెప్పుడూ ఉంటుంది..!

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**నెల్లూరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** పాత మిత్రులతో కలయిక ఒక అద్భుత అనుభూతినిచ్చిందని నా సహాయ సహకారాలు మీకు ఎప్పుడూ ఉంటాయని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని డిఆర్ ఉత్తమ్ హోటల్లో ఎస్ కె ఆర్ ఎస్ డి ఎల్ ఎన్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో 1985 నుండి 88 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ కళాశాలలో చదువుకున్న మిత్రులతో కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆనాటి స్మృతులను కాకర్ల సురేష్ తో పాటు పలువురు నెమరు వేసుకున్నారు. దాదాపు45 సంవత్సరాల తర్వాత నాటి మిత్రులందరికీ కలుసుకోవడం ఉద్వేగానికి గురయ్యారు. ఏ ఏ వృత్తుల్లో స్థిరపడ్డారో ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల తర్వాత ఆనాటి విద్యార్థులు అందరం ఒకచోట కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. మీ అందరితో కలిసి చదువుకొని ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్నప్పటికీ, మీ అందరి స్నేహితుడినే అని తెలిపారు. మీ అందరికీ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాటి మిత్రులు ఉపాధ్యాయ బృందం సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జ్ఞాపకలను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మిత్రులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పచ్చిపాల విశ్వేశ్వర్ రెడ్డి, కె.వి.ప్రసాద్, సిద్ధారెడ్డి, అనురాధ, కాట్ల లక్ష్మీనరసింహ ప్రసాద్ రెడ్డి, కొండూరు మాధవన్, అందే జవహర్ బాబు, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ..!



పిర్లను ఎత్తిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**వరికుంటపాడు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండగ అని భక్తిశ్రద్ధలతో, పీర్ల పండుగ జరుపుకోవడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఆదివారం వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలో పీర్ల పండగ కార్యక్రమంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ పాడి పంటలు సమృద్ధిగా పండి రైతన్నలు ఆనందంగా ఉండాలని పీర్లను ఎత్తారు. నియోజకవర్గానికి పరిశ్రమలు రావాలని కోరిక కోరుకున్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ గ్రామంలోని ప్రతి గడపకు తిరిగారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, పోక మహేష్, ఉపాధ్యక్షులు దేవన బోయిన మధుసూదన్ రావు, నాదెండ్ల రాజా, పోద మాధవరావు, తదితరులు ఉన్నారు.

## ఇందిరానగర్ వోల్టేజ్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడంతో పురస్కరించిన ఎమ్మెల్యే పార్థసారథి గుడిసె అది కృష్ణమ్మ



**జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి సహకారం తో ఆదోని టీడీపీ మాజీ ఇన్చార్జ్ శ్రీమతి ఆది గుడిసె కృష్ణమ్మ ఆదేశాలతో. ఇందిరా నగర్ లో ఎల్ఐసి ఎదురుగా కాలిని వాసులకు వోల్టేజ్ తక్కువ ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బందులుగా ఉన్నటువంటి కృష్ణమ్మ ఆదోని విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ కాలనీ వాసులకు లో వోల్టే సమస్య తీర్చాలని కోరడంతో ఈరోజు కరెంటు సమస్యలు లేకుండా ఆదోని విద్యుత్ ఉన్నత అధికారుల ఇంచార్జ్ పురుషోత్తం మరియు డి వన్ ఏఈ లోకేష్ మరియు లైవ్ ఇన్స్పెక్టర్ వీరారాజు జె ల్ ఎం ఈశ్వర్ నాయక్ కొత్త ట్రాన్స్పారం ఏర్పాటు చేయడం జరిగింది టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్ మారుతి టిడిపి %జుశ% కౌన్సిలర్ బొంబాయి దేవేంద్ర రవి ఉరుకుంద రామకృష్ణ బోయ రంగన్న బోయ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి కి దాతలు సహకారం అందించండి..!

దాత, పఠాన్ గౌస్ మనీషా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**వరికుంటపాడు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు.ఆదివారం వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేరు మీద ఆ గ్రామముకు చెందిన 4వ వార్డ్ మెంబర్ పఠాన్ గౌస్ మునిషా జడ్పీ హైస్కూల్ నందు తన సొంత నిధులతో నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్ కు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పఠాన్ గౌస్ మనీషా తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని శ్రీమంతులు వారి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, పోక మహేష్, ఉపాధ్యక్షులు దేవన బోయిన మధుసూదన్ రావు, నాదెండ్ల రాజా, పోద మాధవరావు, తదితరులు ఉన్నారు.

## శక్తి యాప్ తో మహిళలకు భద్రత



**యర్రగొండపాలెం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** అతివల రక్షణ, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని యర్రగొండపాలెం యస్ ఐ పి. చౌడయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళలు శక్తి యాప్ను చరవాణిలో నిక్షిప్తం చేసుకుని ఆపదలో ఉన్నప్పుడు సమాచారమిస్తే 10 నిమిషాలలో పోలీసు సాయం అందుతుందని చెప్పారు. ఇప్పటివరకు చాలా మంది మహిళలు శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. డ్వాక్రా, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, అన్ని వర్గాల మహిళలకు శక్తి యాప్పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి బారిన పడకుండా ఉండేందుకు పాఠశాలలు, కళాశాలల్లో చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విస్తృత స్థాయిలో సైబర్ నేరాల నియంత్రణకు చైతన్యం పెంపొందిస్తున్నామని చెప్పారు. డిజిటల్ అరెస్టు అంటూ ఎవరైనా భయపెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. శిరస్త్రాణం లేకుండా రోడ్లపైకి ద్విచక్ర వాహనంతో వస్తే అడ్డుకుని జరిమానాలు విధిస్తున్నామని అన్నారు.

# రోడ్లు మరమ్మత్తు చేయాలనీ ఎంపీడీవో కు వినతి




**బెల్లంపల్లి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు లేని గ్రామాలల్లో మొన్న కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయంగా మారడంతో.రోడ్లను మరమ్మత్తు చేయాలనీ సోమవారం మండల ఎం పి డి ఓ సత్య నారాయణ సింగ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొన్న కురిసిన వర్షాల దృష్టిలో ఉంచుకొని రోడ్ల పైన రివర్స్ సింగల్ గాని,మొరం గాని 22 గ్రామపంచాయతీలో పోయాలని, అలాగే దోమలు బాగా ఉన్నాయి కాబట్టి దోమల కాటు వలన డెంగ్యూ వచ్చే అవకాశం ఉన్నందున.ఇవి దృష్టిలో ఉంచుకొని కాసిపేట మండల మొత్తం దోమల మందు పిచికారి చేయాలని,అలాగే బావిలో బ్లీచింగ్ పౌడర్ వెయ్యాలని,కుక్కలు రోడ్లమీద విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.చిన్నపిల్లలను కరుస్తున్నాయి.చిన్నపిల్లల ప్రాణాలు కూడా తీస్తున్నాయని,దీనిని దృష్టిలో ఉంచుకొని కుక్కల విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని,రోడ్లమీద పశువులు తిరుగుతున్నాయి,వాటి వలన బైక్ ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోతున్నారన్నారు.ఇవన్నీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వీటి పైన చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా సంఘం ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా కాసిపేట మండల అధ్యక్షులు అట్కపురం రమేష్ రోడ్డ రవి కుమార్ వనీయులైన ఎంపీడీవో గారికి నమస్కరించి వ్రాయునది. విషయం. కాసిపేట మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు లేని గ్రామాలలో మొన్న కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం బురదగా మారింది. దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్ల పైన రివర్స్ సింగల్ గాని మొరం గాని 22 గ్రామపంచాయతీలో పోయాలి.అలాగే దోమలు బాగా ఉన్నాయి కాబట్టి దోమల కాటు వలన డెంగ్యూ, మలేరియా లాంటి రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలను దృష్టిలో ఉంచుకొని కాసిపేట మండలం మొత్తం దోమల మందు పిచికారి చేయాలి,బావిలో బ్లీచింగ్ పౌడర్ వెయ్యాలి.కుక్కలు రోడ్లమీద విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. చిన్నపిల్లలను కరుస్తున్నాయి.చిన్నపిల్లల ప్రాణాలు కూడా తీస్తున్నాయని,దీనిని దృష్టిలో ఉంచుకొని కుక్కల పైన చర్యలు తీసుకోవాలి.రోడ్లమీద పశువులు తిరుగుతున్నాయి.వాటి వలన బైకులకు ప్రమాదాలు అయ్యి చాలామంది చనిపోతున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వీటి పైనతగు చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా సంఘం ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా కాసిపేట మండల అధ్యక్షులు అట్కపురం రమేష్ రోడ్డ రవి,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం అందజేత....





**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం దళితులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వివిధ డిమాండ్లతో కూడిన వ్యాధి పత్రాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశం మేరకు జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలను ప్రకటించాలని కోరారు. కబ్రిస్తాన్, వైకుంఠ దామాల పేరుతో దళితుల నుండి లాక్కున్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డప్పు, చెప్పు వృత్తి కళాకారులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దళిత లబ్ధిదారులకు 10 లక్షల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇండస్ట్రియల్ రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు వెంటనే సబ్సిడీ అందించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రతి దళితవాడను అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లను విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ, యువసేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు క్యాసగల్ల రమేష్ మాదిగ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సంఫీ రమేష్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్ మాదిగ, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బోట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బోట్ల అనిల్, నాయకులు కలకుంట్ల రమేష్, బైరపాక సురేష్, మోత్కుపల్లి రవి, మూడుగుల రాములు, బోగారం మురళి, పేరుమల్ల కిషన్, బోట్ల మహేష్, పరశు రాం, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్....





**బూర్గంపాడు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** అనేక గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని పాండవుల బస్తి, అంబేద్కర్ కాలనీలలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, ప్రజలను కలిసి మౌలిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు పట్టణ కేంద్రంలో మురుగు కాలువల సమస్య తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన రేషన్ కార్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, నెలల తరబడి మంచినీరు రాక ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతం అని అన్నారు. గోదావరి, కిన్నెరసాని నదులు బూర్గంపాడు మండల కేంద్రానికి అతి సమీపంలో ఉండడంతో పాటు నదులు ఉప్పొంగినప్పుడు గ్రామం నీటిలో మునిగిపోతుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం కల్పించి, పునరావసం కల్పించాలని డిమాండ్ చేశారు. 2004లో గోదావరి ఉప్పొంగడంతో గ్రామం మునిగిపోయిందని గుర్తు చేశారు, 2022లో మళ్లీ గోదావరి ఆ గ్రామాన్ని ముంచేసింది అని తెలిపారు. ప్రతి సంవత్సరం లోతట్టు ప్రాంతం గ్రామాలను గోదావరి వరద తాకిడి వదిలిపెట్టడం లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే బూర్గంపాడు గ్రామం గోదావరి నదిలోనే మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బూర్గంపాడు గ్రామ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, గోదావరి నుండి కాపాడుతామని ప్రకటించి, అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ చేయలేకపోతుందని అన్నారు. గతంలో గోదావరి వరదలకు తట్టుకోలేక బూర్గంపాడు మండల కేంద్రంలో 52 రోజులపాటు నిరసన దీక్షలు చేపట్టినప్పుడు ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అధికారం చేపట్టి 20 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాత్రం వైఫల్యం చెందిందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపెల్లి నరసింహారావు, బోయిన పుల్లయ్య, ఆదెమ్మ, చిట్టెమ్మ, గుమ్మడి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు....

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## పకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం..





**శేరిలింగంపల్లి జిల్లా జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కొండాపూర్ లో గల శారదా హైస్కూల్ నందు పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య జి. కిషోర్ కుమార్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ సకల జీవరాసుల మనుగడకు మూలాధారం పంచ భూతాలైన భూమి, గాలి, నీరు, నింగి, నిప్పులను పకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతుల్యత లోపించిన మానవ జీవనం అస్తవ్యస్తమవడంతో పాటు విపత్తులకు గురి అవుతుంది. ప్రకృతి, వాతావరణ, పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం. ఆధునీకరణ, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రముగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న పరిణామాలు, మానవుని స్వార్థ పరత్వం పకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయమని అన్నారు.మానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ఈ విధమైన తన స్వార్థ పూరిత చర్యలు భవిష్యత్తు తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం బాధాకరం. 19వ శతాబ్దం నుండి మానవ తప్పిదాల వలన ప్రకృతి విధ్వంసానికి గురి అవుతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాసులు ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రకృతికి భిన్నంగా నడిచి మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏ పాపం యెరుగని మూగ జీవాలు మూల్యం చెల్లించవలసి వస్తుంది. మానవుడు శాస్త్ర సాంకేతిక జీవావరణ రంగాలలో సాధించిన ప్రగతి వల్ల కలిగిన మార్పులు మాత్రము ప్రకృతి స్వచ్ఛతకు, ఉనికికి ముప్పుగా పరిణమించాయి. వ్యవసాయ రంగంలో విచ్చలవిడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందుల ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఓజోన్ పొరలో ఏర్పడిన రంధ్రాలు రానురాను విస్తరిస్తున్నాయి. వీటికి తోడు పట్టణీకరణ, పారిశ్రామిక విప్లవం, జనాభా పెరుగుదల, రియల్ ఎస్టేట్ వ్యాపారము, అడవుల నరికివేత, సహజ వనరుల విధ్వంసం, ఇసుక మాఫియా, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. అభివృద్ధి పేరిట భారీ ప్రాజెక్టులను, కాలుష్య కారక పరిశ్రమలను స్థాపిస్తూ పర్యావరణ, జీవావరణ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడటం వలన అధికసంఖ్యలో వృక్షజాతులు, జంతుజాతులు అంతరించి పోతున్నాయి. మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను పరిమితంగా ఉపయోగించుకొని తరువాతి భవిష్యత్తు తరానికి అందించాలి. ఇది వారసత్వ సంపద. భావి తరాల వారికి ఆర్థిక, ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాము. విచక్షణా రహితంగా అటవీ సంపదను ధ్వంసం చేయడం వలన 33? ఉండవలసిన అడవులు నేడు 21? మించి లేవు. దీని వలన పకృతి విపత్తులు, అకాల వర్షాలు, వరదలు వచ్చి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. మానవుని చర్యల వలన గాలి కాలుష్యమవుతుంది. తద్వారా యేటా 70 లక్షల మంది మృత్యువు వాత పడుతున్నారని %ఔనూ% నివేదికలు తెలియజేస్తున్నాయి. కలుషితమైన నీరు త్రాగి యేటా 2 లక్షల మంది చనిపోతున్నారు నీతి ఆయోగ్ గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల విస్తరణ వలన 85? చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయింది. 75? భూ ఉపరితల మార్పునకు లోనైంది. 66? సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పంటల దిగుబడిలో కీలకపాత్ర పోషించే తేనెటీగలు, ఊర పిచ్చుకలు అంతరించి పోతున్నాయి. ప్రకృతి విధ్వంసం యిలాగే కొనసాగితే ప్రపంచంలోని ప్రతి నాలుగు జీవ జాతులలో ఒకటి అంతరించిపోయే ప్రమాదం ఉందని నివేదికలు తెలియజేస్తున్నాయి. మానవుడు తన మేథస్సు ద్వారా అనేక పరిశోధనలు చేసి ఎంతో ప్రగతి, పురోగతి సాధించాడు. సాధించిన ప్రగతి ప్రకృతి, పర్యావరణ వినాశకరంగా పరిణమించింది. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుతున్నాయి. వరదలు, తుఫానులు, భూ కంపనాలు, అగ్ని పర్వతాలు, సునామీలు మానవజాతిని మిక్కిలి భయాందోళనలకు గురి చేస్తున్నాయి. కరోనా లాంటి ప్రాణాంతక వైరసులు సులువుగా విజృంభించి మానవజాతిని మృత్యు కుహరంలోకి నెట్టినప్పటికీ ప్రకృతి విధ్వంసాన్ని అదుపుచేయకపోవడం బాధాకరం. ఈ సృష్టిలోని సకల జీవరాసుల మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంది కాబట్టి పరిరక్షణ అనేది మన అందరి సామాజిక బాధ్యత. పరిరక్షణ చర్యలలోని భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలి. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి, పవన శక్తి, జలవిద్యుత్తును అధికంగా అందుబాటులోనికి తేవాలి. ప్రకృతి పరిరక్షణకు పద్దతులు మన జీవితంలో భాగం కావాలి. ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు నిర్మించాలి. గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. విరివిగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణతను పెంచాలి. భూమి కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలి. భూసారాన్ని రక్షించాలి. చిత్తడి నేలల రక్షణకై చర్యలు చేపట్టాలి. జల కాలుష్యాన్ని నివారించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. భూగర్భ జలాలను సంరక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టి ప్రకృతిని సంరక్షించునే బాధ్యత పౌర సమాజంపై ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దోమకొండకు మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ రాక





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ సత్కర్ లు వస్తున్నట్లు దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించే సభకు హాజరైతునట్లు తెలిపారు. ఈ సమావేశంలో రేషన్ కార్డుల నూతన లబ్ధిదారులకు కార్డులు అందించడం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# కలర్స్ మున్నా డాన్స్ 23వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే




**కావలి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కావలి పట్టణం మొగల్ హబీబ్ బేగ్ షాదీ మందిర్ లో ఆదివారం రాత్రి '%=ాచీఖ చీ =ాూ%' డాన్స్ మాస్టర్ కలర్స్ మున్నా డాన్స్ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడంతో సభా ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.డాన్సర్స్ తోఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన మున్న డాన్స్ మాస్టర్, కళాకారులు,వార్డు నాయకులు. అనంతరం మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.డాన్స్ మాస్టర్ మున్నా ఆధ్వర్యంలో జరిగిన డాన్స్ ప్రోగ్రాం ఎమ్మెల్యే తిలకించారు.ఎమ్మెల్యే మీద కంపోజ్ చేసిన స్పెషల్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహ్లాతులను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కళాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు..ఎమ్మెల్యే చేతుల మీదగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కలర్స్ మున్న డాన్స్ టీం..ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన మున్న డాన్స్ మాస్టర్..ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొంటాం చాలా సంతోషంగా ఉందని మున్న ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడని కావలి నియోజకవర్గంలో ఉన్న కళాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# రామాజీపేటలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ



**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామజిపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి, నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి ఆహార భద్రత కార్డులుఅందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు ప్రకటించి, అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట జూలై 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన తునికి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ పట్టణ కాలనీవాహక అధ్యక్షులు గుండు నరసింహ ద్వారా బిక్షపతి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బిక్షపతి మరణం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు అధ్యక్షులు గొర్ల నరేష్, నాయకులు షేక్ హుస్సేన్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వెంటనే పంపిణీ చేయాలి

## జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్...







**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని గొర్రెలు, మేకలకు వెంటనే నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని కోరుతూ జిల్లా గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ భాస్కరరావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నరసింహం మాట్లాడుతూ గతంలో గొర్రెలు, మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు నటల నివారణ మందులను పంపిణీ చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల నుండి మందులను పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. నటల నివారణ మందులను పంపిణీ చేయకపోవడం వలన గొర్రెలకు, మేకలలో ఎదుగుదల తగ్గుతుందని అన్నారు. వీటితోపాటు వాటికి అమ్మ తల్లి వ్యాధి, కుర్రు వ్యాధి, చిటిక వ్యాధి, సొల్లు వ్యాధి, గాలికుంటు వ్యాధి రోగాలకు పశు వుల దావకానాలలో మందులు అందుబాటులో ఉండడం లేదని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే జీఎంపీఎస్ ఆధ్వర్యంలో గొర్రెల, మేకల పెంపకం దారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, సహాయ కార్యదర్శి నారీ వెంకటేష్, జిల్లా నాయకులు గుండమోని ఐలయ్య, క్యాసాని నవీన్, భీమగోని బాలరాజ్, పాక జహంగీర్, దేవునూరి బాలయ్య, ఎల్లంల వెంకటేష్, గంగాదేవి మల్లేష్, కూకుట్ల రాము, తదితరులు పాల్గొన్నారు.


# కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి గ్రామానికి చెందిన, ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కార్మికుడు జావేద్ సికింద్రాబాద్ లోని యశోద హాస్పటల్లో కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేయించుకొని, చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి సోమవారం నాడు హాస్పిటల్ కి వెళ్లి జావేద్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు చింతకాయల సంతోష్, కందుకూరి స్వామి, పి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కలెక్టర్ వాట్సాప్ గ్రీవెన్స్ సదుపాయాన్ని ప్రారంభించిన కలెక్టర్ హరిచందన దాసరి






**రంగారెడ్డి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ ఫిర్యాదుల పరిష్కారాన్ని పెంచడానికి మరియు పౌరుల-స్నేహపూర్వక పాలనను ప్రోత్సహించే చర్యలో, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి 74166 87878 వద్ద వాట్సాప్ గ్రీవెన్స్ సదుపాయాన్ని ప్రారంభించారు. పౌరులు ఇప్పుడు వారపు ప్రజవానీ కార్యక్రమాన్ని సందర్శించకుండా లేదా ఆన్లైన్ పోర్టల్ను ఉపయోగించకుండా ఇంటి నుండి ఫిర్యాదులను చేయవచ్చు. ప్రతి ఫిర్యాదులకు ప్రత్యేకమైన ఐడిని అందుకుంటుంది, సంబంధిత విభాగానికి ఫార్వార్డ్ చేయబడుతుంది, తరువాత యాక్షన్ టేక్ రిపోర్ట్ ఉంటుంది.ఈ చొరవ ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు పని చేసే నిపుణులకు ప్రయోజనం చేకూరుస్తుంది, పారదర్శకత, ప్రాప్యత వేగవంతమైన సేవా డెలివరీని నిర్ధారిస్తుంది.

అఖండ భూమి

మంగళవారం 29-07-2025

## దశదినకర్మలోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** బోడుప్పల్లో సోమవారం నాడు నాగిరెడ్డి మహేందర్రెడ్డి మాతృమూర్తి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు.

## అక్రమంగా గెలుపు కోసమే
## ఎస్ ఐ ఆర్ విధానాన్ని తీసుకువచ్చారు

ఎన్డీఏ విధానాలపై విరుచుకుపడిన ప్రియాంక, వంశీకృష్ణ....




**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలలో విజయం సాధించేందుకు అనేక అక్రమ మార్గాలకు వెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ, ఎంపీ వంశీకృష్ణ లు అన్నారు. సోమవారం నాడు పార్లమెంటు ప్రాంగణం ఒక్కసారిగా ఉరుకులు పరుగులతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎంపీ ప్రియాంక గాంధీ నేతృత్వంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ ఎంపీలు (స్పెషల్ ఐడెంటిఫికేషన్ రివైజన్) ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై విరుచుకుపడ్డారు. ప్రజల అభిప్రాయం లేకుండా ఎన్నికల తర్వాత ఓటర్లను మత, కుల ప్రాతిపాదికన వడబోసే ఈ ప్రయత్నం ద్వారా దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రలకు ఎన్డీఏ ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. ఓటర్లను వక్రీకరించి, ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు ఈ విధానం ద్వారా అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం దేశంలోని ఇతర ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాడుతామని స్పష్టం చేశారు. ఓటర్లను తొలగించడం కాదు, వారి గొంతుకను వినడమే ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం దాదాపు గంటపాటు సాగింది. ఓటు హక్కు కోసం, పౌర హక్కు కోసం పార్లమెంట్ గేటు ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు గొంతు విప్పడం పెద్ద చర్చనీయాంశంగా మారింది....

## చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు.



**ఆలమూరు, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో సోమవారం అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు పర్యవేక్షణలో, గ్రామ పెద్దల సమక్షములో హుండీలు తెరిచి లెక్కించారు. మే 3వ తేదీ నుంచి నేటి వరకూ అనగా 2 నెలల 25 రోజులకు గాను రూ. 4,56,140/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరు వేల నూట నలభై రూపాయలు) ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు.

## సిద్ధాపురం ఎత్తిపోతల పథకంతో రైతుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాం. బుడ్డా రాజశేఖర్ రెడ్డి.



**సిద్ధాపురం, శ్రీశైలం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** సిద్ధాపురం,నేడు తెలుగుగంగ జలాశయం నుంచి లిఫ్ట్ ద్వారా సిద్ధాపురం ఎత్తిపోతల పథకానికి నీటిని విడుదల చేసిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి . స్టేజ్ - 2 పంపు హౌస్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, రెండు పంపుల ద్వారా 200 క్యూసెక్కుల నీరు విడుదల. డెలివరీ పాయింట్ వద్ద గంగమ్మకు సారె సమర్పించి, జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దేవుడి ఆశీస్సులతో ఈ ఏడాది నెల రోజుల ముందుగానే శ్రీశైలంతో సహా రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండాయి.. వైసిపి హయాంలో ప్రాజెక్టులను సర్వనాశయం చేశారు.. నిర్వహణకు కనీసం గ్రీసు కూడా ఇవ్వలేదు ఈ అసమర్థులు. ఏడాది ఎన్డీయే పాలనలోనే తెలుగుగంగ, సిద్ధాపురం చెరువుల నిర్వహణకు రూ.9 కోట్ల నిధులు మంజూరు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం సాగునీటి కాలువలు, లైనింగ్, హైలెవల్ కేబుల్ తదితర వాటికి రూ.86 కోట్లతో అనుమతులు. వైసిపి హయాంలో సిద్ధాపురం ప్రాజెక్ట్ అడవిని తలపించేది.. గండి పడితే కూడా స్పందించలేదు అనాటి అసమర్థ వైసీపీ పాలకులు.. సిద్ధాపురం ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందిస్తాం. సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడుహామీ మేరకు మరో తూము ఏర్పాటు చేసి మరో 5వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో
## సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన

కరాటే క్లబ్ చీఫ్ ఇన్ సెక్టర్ "బాకురు పాండురాజు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 28 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించేందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి అవకాశ కల్పించాలని ఇంటర్నేషనల్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్చర్ బాకూరు పాండురాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విజయ భారతి తో సెల్ఫ్ డిఫెన్స్ పై చర్చించామన్నారు. ఇంతకీ అవకాశం కల్పించిన ప్రిన్సిపల్ విజయభారతికి పాండురాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కి అవసరమైన సెల్ఫ్ డిఫెన్స్ పై గ్రామంలో కూడా పూర్తిస్థాయిలో అవగాహన రావలసిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ పాత్రుడు జగదీష్ బాబు లీలా పావని కాలేజీ అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భీమసింగిలో సుపరిపాలనలో తొలిఅడుగు

యువతకు 20 లక్షల ఉద్యోగాలు లేదా నిరుద్యోగ భృతి

"టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం పాడేరు మండలం భీమసింగిలో ఏపీ టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో 26 వ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనలో భాగంగా ఇప్పటికే డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలకు పరీక్షలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిదని ఆయన అన్నారు. పోలీస్ శాఖలో నియామకాలు, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాలు కల్పనకు ఒప్పందాలు జరిగిందన్నారు అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా తీయలేదని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్. యువ నాయకులు వనుగు సురేంద్ర,కిల్లు శంకర్ నాయుడు, రాము,హరి,రాజు, డొంకిన నాగు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగుల పంచమి,ప్రకృతి పరిరక్షణ లో వాటి పాత్ర అమోఘం

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి లోని పరమార్థం నాగులపంచమి భారతీయ సంస్కృతిలో ముఖ్యంగాహైంద వసంస్కృతిలోచరాచరసృష్టిలో ని ప్రతి జీవి తన మునగడ అస్తిత్వం కోసం ప్రయత్నిస్తా యి. పర్యావరణ సమతుల్య త లో విషపు జంతువులు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. నాగుల పంచమి అనేది జులై ఆగస్టు నెలలో వచ్చే శ్రావణమాసంలోని శుక్ల పంచమి రోజు వస్తుంది. నాగు ల పంచమి పండుగ భక్తి ,వంశ పరిరక్షణ, పర్యావరణం పట్ల కృతజ్ఞత వంటి అనేక భావాల తో నిండి ఉంది. నాగపంచమి రోజు స్త్రీలు ప్రత్యేకంగా తయా రై ఆవుపాలు జొన్న పేలాలు శనిగలు తమకు సమీపంలోని పుట్టవద్దకువెళ్లి పోసినాగమయ్య నా పాలు నాగమయ్య నీ పాలు నాగమయ్య మా అంద రి పాలు అంటూ మమ్ములను రక్షించు పొరపాటున కూడా కాటేయకు అంటూ ప్రార్థిస్తారు.కొందరు మట్టితోనే పుట్ట తయారు చేసుకొని పూజలునిర్వహించుకుంటారు. కొన్ని కుటుంబాలలో పాలతో కళ్ళు కడిగే సంప్రదాయం ఉంది. ఆరోజు స్త్రీలు ఉపవా సం ఉండి ఉపవాస నుండి ప్రత్యేకనోములుకూడాచేసుకుం టారు. నాగుల్ని పూజించే పండగ భారతదేశంలోని చా లా ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా జరుపుకుంటారు



.సర్ప దోష నివారణ కోసం సంతానం కోసం ఈ పండుగ చేసుకుంటా రు. కుళక కర్ణుడు రావు కేతు దోషాలు కుజదోషం వంటి దోషాలు, జాతక సమస్యల నివారణకు ఈ దినం శుభ దినం గా భావిస్తారు శ్రీకృష్ణుడు కలియ మర్దన చేసిన కథను గుర్తు చేస్తూ ఆయన విజయా నికి సోపానంగా కూడా జరుపు తారు. శేషనాగుని వాసుకుని పూజించడం ద్వారా విష్ణువు శివుడి వంటి దేవతల అనుగ్ర హం లభిస్తుందని నమ్మకం ప్రకృతి పరిరక్షించే సందేశం వ్యవసాయంలో పంటలను నాశనం చేసే క్రిములు కీటకాల ను ఎలుకలనుతినివ్యవసాయ దారునికి మేలుచేస్తాయి.సర్పా లు మనుషులు జంతువులు సమంగాజీవించాలని క్రూరత్వం వదిలి



సర్పాలను దయతో చూడాలని ఈ పం దుగ బోధిస్తుంది.ఇంకో విష యం పాములు పాలు తగావు, పంచామృతలతో మాత్రమే పూజా చేయండి.మన మూఢ భక్తి మూగ జీవలకు ఇబ్బంది కలగకూడదు.

# పొరుతున్న వాగు..ప్రయాణానికి తప్పని పాట్లు

అసంపూర్తిగా నిలిచిన వంతెన పనులు.

వారం రోజులుగా స్తంభించిన రాకపోకలు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు..అధికారులు పర్యవేక్షణ కరువు.



**రంగారెడ్డి, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజాప్రతినిధులు పట్టించుకోరు..అధికారులు పర్యవేక్షణ కరువు వెరసి అసంపూర్తిగా వంతెన పనులు నిలిచి పోవడంతో అటు ప్రయాణికులకు,ఇటు వాహనదారులు ఇబ్బందులు తప్పడం లేదు..వివరాల్లోకి వెళ్తే...ఫరూఖ్ నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామం వద్ద ఉన్న వాగు పనులు అసంపూర్తిగా నిలవడం,పైగా వర్షాకాలం కావడం,అందులోను గత వారం రోజుల నుండి వాగు ఏకతాటిగా పోతుండటంతో ప్రతి రోజు కష్టాలు ఎదుర్కొంటున్నామని గ్రామాల ప్రజలు,వాహనదారులు మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అయ్యవారిపల్లి కాస్త అవస్థల పల్లిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఏటా వర్షాలు మొదలవగానే ఈ గ్రామానికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి.ప్రస్తుతం వాగు ప్రవహించడంతో గత వారం రోజులుగా అయ్యవారిపల్లికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.దీనికి తోడు,గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వంతెన పనులు నేటికీ అసంపూర్తిగా ఉండటంతో గ్రామ ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయి.

**వాగు రావడంతో స్థంభించిన రాకపోకలు.**

వాగు ప్రవహిస్తుండటంతో గ్రామంలోకి, గ్రామం నుంచి బయటకు వెళ్లే దారులు పూర్తిగా మూసుకుపోయాయి.పిల్లల చదువులు, శుభకార్యాలు,ఇతర పనులన్నీ నిలిచిపోయాయి.అత్యవసర వైద్య సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కూలీ పనులకు వెళ్లేవారు,చిన్న వ్యాపారాలు చేసుకునేవారు పనులు లేక ఆర్థికంగా నష్టపోతున్నారు.తాత్కాలికంగా ఉన్న రహదారి కూడా పూర్తిగా కొట్టుకుపోవడంతో,వాగు ఉధృతి తగ్గినప్పటికీ ప్రయాణం అసాధ్యంగా మారింది.అదేవిధంగా ఇదే గ్రామం మీదుగా ఉప్పరిగడ్డ,ఆగిర్యాల తదితర గ్రామాలకు ప్రధాన రహదారి ఇదే కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారి గుండానే వెళ్తాయి.ప్రస్తుతం ఈ గ్రామాల ప్రజల సైతం ఇతర మార్గాల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

**అసంపూర్తిగా వంతెన పనులు..**

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నా, అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టినా,పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి.వంతెన పనులు ఎందుకు ఆగిపోయాయో,వాటిని పూర్తి చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తమకు అర్థం కావడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం తాత్కాలికంగానైనా ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయడంలోనూ అధికారులు విఫలమయ్యారని వారు మండిపడుతున్నారు.

**వంతెన పనులను పూర్తి చేయాలి.**

అయ్యవారిపల్లి ప్రజలు ప్రస్తుతం అనుభవిస్తున్న కష్టాలపై అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.వంతెన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని,ప్రస్తుతానికి తాత్కాలికంగానైనా సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.అయ్యవారిపల్లి గ్రామ ప్రజల దీన పరిస్థితిని ఉన్నతాధికారులు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం

# ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ముందు గోరక్షక దళ్, బిజెపి, బీజేవైఎం, హిందుత్వ సంఘాల నిరసన

పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర ఉద్రిక్తత....

**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** గో రక్షక నాయకులు, బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి పై ఎంఐఎం గుండాలు దాడికి ప్రయత్నించిన సందర్భంగా, సోమవారం నాడు మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ముందు హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూజా స్వామీజీలు మాత అన్నపూర్ణేశ్వరి, కాశీ విశ్వనాథ్ పీఠం స్థాపకులు శ్రీ దుర్గా పూరి, శ్రీ వీర ధర్మాజ స్వామిలు గో రక్షకుల పై దాడులు, అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్రం నుండి భారీ కంటైనర్లలో హైదరాబాదులోని పాతబస్తీ పరిధిలోని బహదూర్పురా స్లాటర్ హౌస్ కు గోమాతలను తరలిస్తుంటే పోలీసులు పట్టించుకోకపోవడం లేదని ఆరోపిస్తూ సాధువులు, హిందుత్వ సంఘాలు ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. రెండు రోజులుగా బీబీనగర్ ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్లను ఢీ కొట్టి భారీ కంటైనర్ లో ఆవులను గోవదశాలకు తరలిస్తున్న పోలీసులు ఇంతవరకు



పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా సాధువులు ఆరోపించారు. కంటైనర్ లను ఆప్ ఎందుకు ప్రయత్నించిన గో రక్షక దళ్, బజరంగ్ దళ్, బీజేవైఎం కార్యకర్తల వాహనాలను ఢీ కొట్టి పోయిన పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఘట్కేసర్ సీఐ పరశురాంకు



హిందూ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు, నిందితులపై చట్టపరమైన చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గో రక్షక దళ్, బజరంగ్ దళ్, బిజెపి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న సంక్షేమం



**జూలై 28 (అఖండ భూమి న్యూస్):** జ్యోతుల నవీన్ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. గోకవరం గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గోకవరంలో సుమారు 25 మందికి 14 లక్షల 81 వేల 461 రూపాయల చెక్కులను అందజేసిన ఆయన చేతుల మీదుగా అందించారు. జగ్గంపేట నియోజవర్గంలో ఇప్పటివరకు 350 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఆరోగ్యపరంగా పరంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమం చేపట్టారని, పార్టీలకతీతంగా అందరిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటున్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు మంజూరు, గృహాల మంజూరు , పెన్షన్ల మంజూరు విషయంలో తదితర సంక్షేమ కార్యక్రమాలపై పార్టీలకు అతీతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుంటే ఓర్వలేని వైసిపి మాత్రం కూటమి పాలనపై బురద జల్లుతుందన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు పేరుతో భారీగా దోచుకున్న వైసిపి ప్రజలకు మాత్రం నిలువు నీడని సమకూర్చలేకపోయిందన్నారు. మీ వద్దకు ఏ పార్టీ నాయకుడు గాని , కార్యకర్త గారి వచ్చిన పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలోనూ, ఇళ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు తదితర అంశాలపై దృష్టి పెట్టి అభివృద్ధి పథకాలను అందరికీ అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ,మండల స్థాయి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గత చరిత్ర స్మృతులే హరిహర వీరమల్లు..!

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అద్భుతంగా నటించారు..!

హరిహర వీరమల్లు సినిమా సూపర్ హిట్ అయినందుకు డైరెక్టర్లకు, సినిమా నిర్మాతలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు..!

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!

**ఉదయగిరి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** గత చరిత్ర స్మృతులే హరిహర వీరమల్లు సినిమా, కథా సారాంశమని, కోహినూరు వజ్రం, గురించి, ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అద్భుతంగా నటించారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని శిరీష థియేటర్లో, జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆడపడుచుల కోసం ఉచిత షో ను ప్రదర్శించారు. ఈ షో కు నియోజకవర్గంలోని ఆడపడుచులు పెద్ద ఎత్తున వచ్చి సినిమాను తిలకించారు. ఈ షోను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ప్రారంభించి, అక్క చెల్లెమ్మలు ఆడపడుచులు, జనసేన నాయకులతో కలసి, సినిమాను తిలకించారు. సినిమా డైరెక్టర్ అద్భుతంగా గత చరిత్రను తెలియజేస్తూ, కోహినూరు వజ్రం గురించి, తెలియజేస్తూ సినిమాను తీయడం జరిగిందన్నారు. మొదటి భాగం అద్భుతంగా ఉందని తెలిపారు. ఫ్యామిలీతో వెళ్లి చూడదగిన చిత్రంగా అభివర్ణించారు. ఈ సినిమాను నిర్మించిన నిర్మాత డైరెక్టర్ సినిమా బృందానికి మరియు అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జనసేన ఆధ్వర్యంలో సినిమా థియేటర్లో పనిచేసే వర్కర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జనసేన అధ్యక్షులు, బండారు సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు, రసూల్, సురేంద్ర, రవి, కమతం శ్రీనివాసులు,



అల్లూరి రవీంద్ర,రాము, గవ్వల వెంకీ, షేక్ ఇమ్రాన్, మహేష్, కిరణ్, బి రవి,బిజెపి మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, అభిమానులు మహిళలు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు నాయకత్వం వైసీపీవారికి మేలు చేస్తుంది : ప్రత్తిపాటి

సుధీర్ఘకాలం ఆయన ముఖ్యమంత్రిగా ఉంటే పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రజలకు మంచి జరుగుతుంది...

వైసీపీవారు గతంలో తమ నాయకుడిని నమ్మి, ఎంత నష్టపోయారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి...

మారుతున్న రాజకీయాలకు అతీతంగా నాయకులు ప్రజలకోసం మారాలి...

కొండవీడు కోటను ప్రపంచపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం





**చిలకలూరిపేట జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడుకు ఈ నాలుగేళ్లలో పూర్వవైభవం తీసుకురావాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, గత పాలకులు షో చేశారు తప్ప.. ప్రజలకు, రాష్ట్రానికి చేసిందేమీ లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.ప్రజల గురించి పట్టించుకోని వారిని నమ్మి గతంలో ఎంత నష్టపోయారో, భూముల ధరలు ఎంత కోల్పోయారో ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**సుపరిపాలనలో తొలి అడుగు :** ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా యడ్లపాడు మండలంలోని మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండవీడు, మైదవోలులో రూ.24లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు ప్రారంభించిన ప్రత్తిపాటి, కొత్తపాలెంలో మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించారు.

**చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వైసీపీవారికి మేలు జరుగుతుంది**

సుదీర్ఘకాలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే టీడీపీవారితో పాటు వైసీపీ వారికి కూడా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి భూములధరలు పెరిగి అందరికీ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరదృష్టితో ఆలోచించే చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారన్నారు. కొండవీడు సహా మండలంలోని పంచాయతీలన్నీ టీడీపీ, మిత్రపక్షాలు గెలవాలంటే అందరూ ఐకమత్యంతో పనిచేయాలన్నారు. కొండవీడులో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల వారి జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. జగన్ గత ఐదేళ్లలో మీకు ఏం చేశాడో మీరే ఆత్మపరిశీలన చేసుకోవాలని.. ఇచ్చిందెంతో దోచుకున్నదెంతో ఆలోచించుకోవాలన్నారు. ఒక్కసారి అని నమ్మి ఓటేసినందుకు గ్రామాల్లో ఒక్క మంచిపని, ప్రజలకు ఉపయోపడే పని ఏమీ చేయలేదన్నారు. కొండవీడు ఉత్సవాలు రాష్ట్రస్థాయిలో నిర్వహించేలా ప్రభుత్వంతో మాట్లాడతానని, చంద్రబాబు నాయకత్వంలో కోటను ప్రపంచపర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**ఆధిపత్య ధోరణి వదిలేసి, అభివృద్ధికోసం పనిచేయండి**

15 ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే, ప్రజల జీవితాలే మారిపోతాయని, మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గతంలో టీడీపీ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చేసింది చెప్పుకోలేకనే ఓడిపోయామన్నారు. దుర్మార్గపు పార్టీ మరలా అధికారంలోకి రాకుండా ఉండాలంటే నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనపెట్టి, రాష్ట్రభవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. పేదరికం లేని సమాజం కోసమే చంద్రబాబు పీ-4 పథకాన్ని తీసుకొచ్చారన్నారు. పంతాలు, పట్టింపులు లేకుండా మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామ, మండల నాయకులు కూడా మారాలని ప్రత్తిపాటి సూచించారు. ఆధిపత్య ధోరణితో ఎవరూ బాగుపడరని, వారు నష్టపోవడంతో పాటు రాష్ట్రానికి కూడా నష్టం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, వీర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నక్కా పోతురాజు, నక్క వెంకటేశ్వర్లు, షఫీ, శివకోటి, సిలారు, రత్నాల రంగారావు, దుర్గా రావు, రామారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు ఇవ్వకుండా మోసం చేస్తున్న చంద్రబాబు



ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు.



**వేపాడ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నాడు ఎన్నికల ముందు అంతులేని హామీలు ఇచ్చి ప్రజలకు పథకాలు ఇవ్వకుండా మోసం చేస్తున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది నారా చంద్రబాబునాయుడని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి, కృష్ణా రాయుడుపేట గ్రామాలలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ అంటూ ఇంటింటి ప్రచారం కార్యక్రమం వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీ,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ము లూరి జగన్నాథం, వయసు ఎంపీపీ అడపా ఈశ్వర రావులతో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానని ఏడాది పూర్తయిన నేటికి అమలు చేయలేదని, నారా చంద్రబాబునాయుడు చేస్తున్న మోసాలను వివరిస్తున్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేయని జగనన్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గతంలో మీ కుటుంబానికి ఏ ఏ పథకాలు అందేవో మీకు గుర్తుందా అంటూ వారి నుండే చెప్పిస్తున్నారు.నాడు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ప్రజలకి నష్టాన్ని వివరించారు. ఆడబిడ్డ నిధి,అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి,దీపం, ఉచితబస్సు ఏస్సీ,ఎస్టీ, బీసీలకు 50ఏళ్లకే పింఛన్ వంటి హామీలు ఏడాది పూర్తయిన అమలు చేయకపోవడం వలన పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.జగనన్నతో పాటు మేమందరం మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, కొంపల్లి సర్పంచ్ నౌడు అరుణ శ్రీనివాసరావు, కె ఆర్ పేట సర్పంచ్ చెలిబోని బాల బాబు,ఎంపిటిసి సభ్యులు ఆకుల సత్తిబాబు, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు,నీరుజోగి శ్రీను,ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి గురించే మాట్లాడే అర్హత కూటమికి లేదు.

**ఆలమూరు, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్సీపీ హయాంలో పేద కుటుంబాలకు రూ.లక్షల్లో లబ్ధి,బాబు ష్యూరిటీబి మోసం గ్యారంటీ సక్సెస్ తో కూటమి నేతల్లో వణుకు.అభివృద్ధికి ఆరాధ్యుడు జగిరెడ్డిని విమర్శించే స్థాయి లేదు,ఏడాది పాలన అంతా అవినీతి మాయం.కూటమి నేతల్లోనే రగులుతున్న అసంతృప్తి జ్వాలలు.వైఎస్ఆర్సీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత ఏడాది కాలంలో అవినీతి లో కూరుకుపోయిన కూటమి నేతలకు లేదని మండల వైఎస్ఆర్సీపీ తీవ్రంగా విమర్శించింది. ఆలమూరులోని వైఎస్ఆర్సీపీ నేత నాయుడు ప్రసాద్ నివాసంలో మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు. మండల కన్వీనర్ తమ్మన మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ హయాంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమ న్యాయం పాటించిన ఘనత మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పారదర్శకంగా మద్యం విధానం అమలు చేస్తే కూటమి నేతలు, కార్యకర్తలు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి జేబులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 26న ఆలమూరులో ప్రతిష్టాత్మకంగా జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం అయిన తీరును చూసి కూటమి నేతల్లో వణుకు ప్రారంభమైందన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ గెలుపును ఎవ్వరూ అపలేరన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజక వర్గంలోనున్న రెండు మార్కెటింగ్ చైర్మెన్ పదవులు శెట్టిబలిజ కులస్తులకు కట్టబెట్టిన సంగతిని ప్రజలు మరవరన్నారు. అలాగే వైఎస్ఆర్సీపీ హయాంలో సొసైటీ పదవులను ఎస్సీ, బీసీ వర్గాలకు కేటాయిస్తే ప్రస్తుత కూటమి నేతలు మాత్రం మండలంలో అన్ని పదవులను అగ్రవర్ణాల వారినే నియమించారని ఆరోపించారు. సూర్యారావుపేటలో ఒక కూటమి నేత డ్రైన్ ఏర్పాటు చేస్తానని చెప్పి వసూలు చేసిన రూ.ఐదు లక్షలకు కూటమి నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో కూటమి నేతలు చేస్తున్న అక్రమాలపై వైఎస్ఆర్సీపీ నేతలు నల్లి రాజు, నాయుడు ప్రసాద్ విరుచుకు పడ్డారు. ఏడాది పాలనపై కూటమి నేతలే అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా జగ్గిరెడ్డి ఉన్నప్పుడే అంతా బావుందని కూటమి నేతలు అంతర్గత సంభాషణల్లో వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.

**శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధిలో జగ్గిరెడ్డిది చెరగని ముద్ర**

మండలములో చింతలూరులో వేంచేసియున్న శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి సుమారు రూ .1.60 కోట్లను మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రజల మదిలో చెరగని ముద్ర వేశారని వైఎస్ఆర్సీపీ నేత, మాజీ ఏజీపీ నామాల శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎన్ని విమర్శలు ఎదురైనా భవిష్యత్ లో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వైఎస్ఆర్సీపీ ప్రత్యేక ప్రణాళికతో



ఉందన్నారు. అమ్మవారి ఆదాయాన్ని అన్ని విధాలుగా దోచుకుంటున్న కూటమి నేత ఎవ్వరో, ఆలయ వ్యవహారాల్లో అతని పాత్ర ఏమిటో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. గత ఏడాది అమ్మవారి జాతరకు అయ్యిన ఖర్చుకు ఈ ఏడాది అధికారపార్టీ నేతృత్వంలో దేవాదాయశాఖ చేసిన ఖర్చుపై గ్రామ కూటమి నేతలు చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు .అమ్మవారి ఆలయాన్ని తమ హయాంలో అభివృద్ధి చేస్తే ఆ ఘనత తమదంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అలాగే గ్రామానికి చెందిన కూటమి నేత కబంధ హస్తాల నుంచి అమ్మవారిని, ఆలయాన్ని కాపాడాలని ఆయన కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సీపీ నేతలు నాంద్ర నాగమోహన్ రెడ్డి, తోరాటి రాంబాబు, రావాడ సత్తిబాబు, నాతి కుమార్ రాజా, వనుం సూరిబాబు, జుత్తుక వెంకట్రావు, మోటుపల్లి వెంకన్న, యాళ్ళ రవిరాజా, తోరాటి గోవిందు, కోలా నాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న సంక్షేమం

జ్యోతుల నవీన్



**జూలై 28 (అఖండ భూమి న్యూస్):** పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. గోకవరం గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గోకవరంలో సుమారు 25 మందికి 14 లక్షల 81 వేల 461 రూపాయల చెక్కులను అందజేసిన ఆయన చేతుల మీదుగా అందించారు. జగ్గంపేట నియోజవర్గంలో ఇప్పటివరకు 350 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఆరోగ్యపరంగా పరంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమం చేపట్టారని, పార్టీలకతీతంగా అందరిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటున్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు మంజూరు, గృహాల మంజూరు , పెన్షన్ల మంజూరు విషయంలో తదితర సంక్షేమ కార్యక్రమాలపై పార్టీలకు అతీతంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుంటే ఓర్వలేని వైసిపి మాత్రం కూటమి పాలనపై బురద జల్లుతుందన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు పేరుతో భారీగా దోచుకున్న వైసిపి ప్రజలకు మాత్రం నిలువు నీడని సమకూర్చలేకపోయిందన్నారు. మీ వద్దకు ఏ పార్టీ నాయకుడు గాని , కార్యకర్త గారి వచ్చిన పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలోనూ, ఇళ్ల స్థలాలు, ఇండ్ల మంజూరు తదితర అంశాలపై దృష్టి పెట్టి అభివృద్ధి పథకాలను అందరికీ అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ,మండల స్థాయి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు.



**ఆలమూరు, జూలై 28(అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో సోమవారం అమ్మవారి ఆలయ హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారు పర్యవేక్షణలో, గ్రామ పెద్దల సమక్షములో హుండీలు తెరిచి లెక్కించారు. మే 3వ తేదీ నుంచి నేటి వరకూ అనగా 2 నెలల 25 రోజులకు గాను రూ. 4,56,140/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరు వేల నూట నలభై రూపాయలు) ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు.

## నేడు ఎంపీ శ్రీ భరత్ జన్మదిన వేడుకలు

మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు.



**వేపాడ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నేడు అనగా మంగళవారం విశాఖ ఎంపీ శ్రీ భరత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు తెలిపారు.ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన వేపాడలో గల రావిచెట్టు దగ్గర మన ప్రియతమ నాయకులు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుగును.కావున వేపాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పేటలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం...!



**చిలకలూరిపేట జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు పట్టణంలోని 18వ వార్డులో నిన్న "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి , పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు జయ , వైస్ ప్రెసిడెంట్ జాను , వైస్ ప్రెసిడెంట్ ఊస రమేష్ , పార్టీ ట్రెజరర్ ఇర్రి రాఘవ, కొచ్చర్ల కిషోర్ , ఎస్సీ సెల్ మైలరాజేష్ , జాన్ సైదా, ఆముదాల అంజి ఈ కార్యక్రమం 18వ వార్డు షేక్ సాప సైదా వలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు షేక్ దరియా వలి "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో బహులార్ధ సదస్సు నిర్వహించిన ఎస్సై వెంకటేశ్వరరావు



**రౌతులపూడి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఉత్తర్వులు మేరకు, రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు బహుళార్ధ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉన్నత పాఠశాల విద్యార్థులకు కొన్ని విషయాలపై అవగాహన కల్పించారు. సమాజం పైన, ఆరోగ్యం పైన మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆకతాయిల వేధింపులపై తీసుకోవాల్సిన చర్యలు, సైబర్ నేరాలపై అప్రమత్తత, సామాజిక మాధ్యమం ఆకర్షణలు వంటి విషయాల పట్ల అవగాహన కల్పించడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సానుకూలంగా స్పందించారు. మహిళా భద్రత, బాలికా సంరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యతలలో అగ్రస్థానం నిలుస్తాయని,ఈ కార్యక్రమం అన్ని విద్యాసంస్థల్లో నిరంతరం కొనసాగుతుందని ఎస్సై ఈ సందర్భంగా తెలియజేశారు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి సమాజం పైన సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన చట్టాల పైన అవగాహన కలిగి ప్రతి విద్యార్థి ఉండాలని ఆట పాటలతో పాటు చదువు ఎంత ముఖ్యమో సమాజం పట్ల కూడా ప్రతి ఒక్క విద్యార్థి కూడా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు

## పరిశుభ్రతోనే ప్రజారోగ్య రక్షణ......!

బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచండి.....!



**బుచ్చిరెడ్డిపాలెం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం. - శానిటేషన్ వర్కర్స్ కు కర్తవ్య బోధ చేసిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని నగర పంచాయతి మస్టర్ కేంద్రాన్ని సందర్శించిన ఆమె విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో ఉండాలని పరిశుద్ధ కార్మికులకు సూచించారు. పట్టణంలోని వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆమె సూచించారు. అపరిశుభ్రత కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్ధ నిర్వహణలో అప్రమత్తత పాటించాలని కోరారు. ఇళ్ళు, హెూటళ్లలోని వ్యర్థాలను డస్ట్ బిన్స్ లో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. క్లీన్ బుచ్చిరెడ్డి పాళెం సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.

## శ్రీశైలంలో కార్తీక మాసంలో నాగుల చవితిని ఆచరిస్తారు



**(శ్రీశైలం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంనాగులచవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తుంటారు. ఈ కారణంగా శ్రావణ శుద్ధ చవితి అయిన ఈ రోజుపలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. ఈ రోజు వేకువజాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరుకొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలురకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నివేదించారు. కాగా మన సంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి. అని శాస్త్రాలు చెబుతున్నాయి,,,

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఈ వారం అన్న క్యాంటీన్ దాతలు పిల్ల అర్జున సార ది(చంటిబాబు) బత్తుల శ్రీనివాస సారంగదరుడు(ఎస్ బాబు)ఆర్థిక సాయంతో



**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కుగోకవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు పిల్లా అర్జున్ సారది (చంటిబాబు), గోకవరం మండల ఐటీడీపీ చాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడు(ఎస్ బాబు)ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా పిల్లా చంటిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ప్రతిపక్షంలో ఉండి గత నాలుగు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు నేను ఎస్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, పిల్ల చంటిబాబు, ఎస్ బాబు, సొసైటీ డైరెక్టర్ నండ్ల చిరంజీవి,బోదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, గొంతిన రాజు, దేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి మండలంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన నామాల రఘు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని మల్లేపల్లి గ్రామంలో చింతపల్లి పెద్ద వీరబ్బాయి, భోగాది కృష్ణ, దు ళ్ళ రామారావు లు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి బాబ్జి, పల్లపు సుబ్బారావు,కాటేపల్లి భద్ర రావు, చింతపల్లి భద్రరావు, తెలగరెడ్డి భద్రరావు, తణుకు దుర్గయ్య, దార్లంక శ్రీను, ఇంటి సత్యనారాయణ, తలారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ జరగకుండా అడ్డుకోవాలని కలెక్టర్ ఓ ఆనంద్ కు వినతి పత్రం సమర్పించిన సర్పంచ్ దిలీప్ కుమార్



**నెల్లూరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరుగుతున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక వద్దకు, కొండిపోగు దిలీప్ వరికుంటపాడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, వరికుంటపాడు పంచాయతీ కి చెందిన 50 మంది గ్రామస్తులతో కలిసి విచ్చేసి, "జంగం రెడ్డి పల్లి గ్రామంలో మైనింగ్ జరుగుకుండా అడ్డుకోవాలని మైనింగ్ అనుమతులను వెంటనే నిలిపివేయాలని " కోరుతూ, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ %ఞూూ% గారికి "వినతి పత్రం" అందజేశారు.

# భూమి ఉన్న రైతు ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న

బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు ఇన్స్యూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు వేమల సూర్యనారాయణ మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్లో ఎకరా భూమి గల రైతు 84 రూపాయలు ఇన్సూరెన్స్ పథకానికి చెల్లించినట్లయితే ఈ పథకం వర్తింప చేస్తుందని ఈ పథకానికి సంబంధించిన వివరములు రైతు ఆధార్ కార్డు పట్టాదారు పాసుపుస్తకాలు 1బి అడంగల్ జిరాక్స్ తో సంబంధించిన గ్రామ వార్డు సచివాలయంలో గాని మీసేవ కేంద్రంలో గాని నమోదు చేసుకోవాలని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# అనారోగ్యం బారిన కె.ఆర్.పేట మాజీ సర్పంచ్ పైడి బాబు

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



**వేపాడ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కృష్ణా రాయుడుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలబోని పైడి బాబు గుండె శస్త్ర చికిత్స చేయించుకుని అనారోగ్యం బారిన పడడంతో శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం కే.ఆర్. పేటలో తన స్వగృహంలో కలిసి పరామర్శించారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సలహా అందించారు. అలాగే పార్టీతో పాటు నాయకులందరూ మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మండలపార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గీ బాబు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, గ్రామ సర్పంచ్ చెలిబోని బాల బాబు, సోంపురం సర్పంచ్ మరి పిండి గంగరాజు, ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, నాయకులు నిరుజోగి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి బోరు బావికి మరమ్మత్తు



**వేపాడ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని నీలకంఠ రాజపురం పంచాయతీ శివారు భర్తవానిపాలెం గ్రామంలో త్రాగునీటి బోరుబావికి సోమవారం మరమ్మతులు చేపట్టారు. గ్రామానికి చెందిన పోతల తమ్మునాయుడు ఇంటి సమీపంలో గల బోరుబావి గత వారం రోజులుగా పనిచేయకపోవడంతో గ్రామ ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు చొరవ తీసుకొని బోరు మెకానిక్ అచ్చంనాయుడుని పిలిపించి బోరు పైపులు తీయించగా పైపులు రంధ్రాలు పడడంతో బోరుబావిని ఎంత తోడినా నీరు రాదని కొత్త పైపులు వేయించి మరమ్మతులు చేపట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సారథ్యంపేరుతో రాష్ట్ర పర్యటనలో భాగంగా నంద్యాలలో విజయవంతంగా శోభాయాత్ర!



**నంద్యాల, శ్రీశైలం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శ్రీశైలంబిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో నంద్యాలలో పద్మావతి ఆర్చి నుండి నిర్వహించిన శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలు. కాషాయమయమైన నంద్యాల" జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు. నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో శ్రీశైల మండల అధ్యక్షులు చదువుల శ్రీను సమక్షంలో ఉత్సాహంతో చిందులు వేసిన శ్రీశైల మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు. విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్,మాధవ్, యకి బహూకరించారు. ఈ సందర్భంగా హిందుత్వానికి ప్రతీక అయిన శ్రీశైలంలో నెలకొన్న పలు పరిస్థితులను రాష్ట్ర అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిక్కుడుచెట్టు వెంకటేశ్వర్లు,బోయ మల్లికార్జున,మంజులమ్మ, పార్వతీ,జడ్డ వెంకటేశ్వర్లు,మండ్ల రామకృష్ణ,గణేష్ మల్లికార్జున,ఆంజనేయులు, చిత్రాల శివసాయి,ఆనంద్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మెన్ వెంకటలక్ష్మి సేవలు వినియోగించుకుంటాం.ఎంపీడీఓ ఏ రాజు.




**ఆలమూరు, జూలై 28(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి వెంకటలక్ష్మి సేవలను మండల అభివృద్ధికి వినియోగించుకుంటామని మండలస్థాయి అధికారుల బృందం స్పష్టం చేసింది. గతంలో ఎంపీపీగా చేసిన అనుభవం ఉన్న ఆమె మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దకు అభివృద్ధి పనులుపై చర్చించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ రాజు నేతృత్వంలో వివిధ శాఖాలకు చెందిన అధికారులు చైర్మెన్ వెంకటలక్ష్మి కి శాలువా కప్పి పూలమాలలు వేసి మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండలంలోని అభివృద్ధికి సంబంధించి తమ వంతు సహకారం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. తహసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, పరిపాలన అధికారి ఎం.మెహర్ ప్రకాష్, ఏపిఓ జి.అరుణకుమారి, కొత్తపెల్లి నగేష్, బి రాంబాబు, డిపి రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రుల పర్యటన

**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల, ఆహార శాఖల మంత్రి నల్లమల ఉత్తంకుమార్ రెడ్డి, షెడ్యూల్ కులాలు, తెగలు, మైనార్టీ శాఖల, జిల్లా ఇంచార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిలు మంగళవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాలలో పర్యటిస్తారు. ముందుగా వారు నాగార్జునసాగర్ డ్యాం నుండి నీటిని విడుదల చేస్తారు. అనంతరం నియోజకవర్గంలోని పెద్దవూర మండలంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం హుజూర్ నగర్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేస్తారు. అనంతరం భువనగిరి నియోజకవర్గంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు. అనంతరం ఆలేరు నియోజకవర్గం లోని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తారు...

# రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రంగారెడ్డి





**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఇబ్రహీం నియోజకవర్గంలోని రాయపోల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రేయాస్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని సోమవారం నాడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు....

# పిల్లలమర్రి శివాలయానికి వెండి గిన్నె వితరణ



**సూర్యాపేట, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీఎరకేశ్వర స్వామి దేవాలయానికి సూర్యాపేట జిల్లా టియూడబ్ల్యూజె హెచ్-143 అధ్యక్షులు వజ్జే వీరయ్య యాదవ్ స్వప్న దంపతులు రూ. 7500 వ్యయం తో ప్రసాద నివేదనకు వెండి గిన్నె ను ఆలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ కు సోమవారం అందించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట కుటుంబ సభ్యులు వజ్జే దీపాన్విత తదితరులు ఉన్నారు.

# తొలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి



**సూర్యాపేట, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** 1969 తొలిదశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి నీ 1969 ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మీ సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తారని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మీరు వెంట సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ, యాస ముత్తారెడ్డి, నరేంద్రుని విద్యాసాగర్ రావు, బంధు రుద్రమ్మ, ధరావత్ కిషన్ నాయక్, జగిని దయానంద్, కొత్తూరు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# భీంగల్ మండలంలో డెంగ్యూ జరాలతో

భయాందోళనకు గురవుతున్న ప్రజలు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని రెండవ వార్డ్ లో ఒకరికి డెంగ్యూ రావడంతో వారి పరిసర ప్రాంతాలను పరిశీలించి స్ప్రేయింగ్ మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. వారి ఇంటి పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తినే ఆహారం లో కొన్ని జాగ్రత్తలు పాటించాలని వర్షాకాలంలో వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం కాబట్టి మన ఇంటి ఆవరణలో చెత్త వెయ్యొద్దని చెత్త వెయ్యడం వలన దోమలు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని దాంతో మలేరియా డెంగ్యూ వస్తాయని తెలిపారు ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బందితో వారికి అవగాహన కల్పించాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతాలను 25 ఇండ్లకు అవగాహన కల్పించడం జరిగింది తెలిపినారు. చుట్టుపక్కల ప్రాంతాలను కూడా కమిషనర్ పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆశ వర్కర్స్ ఎప్పటికప్పుడు వారిని ఆరోగ్య పరిస్థితిని సమీక్షించాలని తెలిపారు. వర్షాకాలం ఉన్నందున ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలన్నారు. మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్ శానిటేషన్ సిబ్బంది మరియు ఏఎన్ఎం ఆశా వర్కర్ మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# డెంగ్యూ జరాలతో భయాందోళనకి గురవుతున్న బాబా నగర్ వాసులు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మండలం లోని బాబా నగర్ కాలనీ లో డెంగ్యూ జ్వరం పాజిటివ్ వచ్చిందని తెలుసుకున్న భీంగల్ ఎంపీడీవో వెంటనే వైద్య అధికారులకు అప్రమత్తంగా చేశారు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహణ.. మెడికల్ ఆఫీసర్, ( ఎంపీ ఓ) లతో కల్సి సందర్శించి ఇళ్ల లో %జూఎతీఫ్ప్రశీఅ ంజూతీఎ%, మరియు కాలనీ లో ఇండ్ల లో నిలువ ఉన్న నీటిని నిల్వ ఉంచకూడదని ఇంటి యజమానికి సూచించారు భీంగల్ వైద్య అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు ప్రజలు కూడా వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని ఇంట్లో వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని వంట చేసే సామాగ్రి కి శుభ్రం చేసుకుని వంట చేయాలని తాగునీరు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు టైకులో నిలువ చేసిన నీళ్ళని తొలగించడం జరిగింది.. మురికి కాలవల్లో బ్లీచింగ్ చల్లడం ఆంటీ లార్వా %ంజూతీఎ% చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ అజయ్ పవర్ బాబా పూర్ వైద్య సిబ్బంది శివ కల ఎం పి ఓ జావిద్ పంచాయతీ కార్యదర్శి రమ్య గ్రామపంచాయతీ సిబ్బంది ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలమర్రి వాసికి వందేండ్ల ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా



**సూర్యాపేట, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు(పిల్లలమర్రి) కి చెందిన తుపాకుల భూషయ్య-రాములమ్మ ల కుమారుడు తుపాకుల శ్రీను మధుమేహంతో బాధపడుతున్న రోగుల్లో గుండె సంబంధిత వ్యాధులైన డయబెటిక్ కార్డియోమయోపథీ కి ప్రత్యామ్నాయ చికిత్సలను కనుగొనే దిశలో గుండె రుగ్మతల నివారణలో ఔషధ సస్యాల పాత్రపై డా. రాజు పాడియా పర్యవేక్షణలో విస్తృత పరిశోధనలు చేసి పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితం చేసి సదస్సులో ప్రసంగించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను అందజేసింది. ఈ పరిశోధన ఫలితాల వలన భవిష్యత్‌లో సహజమైన, దుష్ప్రభావాలు లేని చికిత్సా మార్గాల రూపకల్పనతో గుండె సంబంధిత రోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనీ ఓయూ తెలిపింది. చిన్ననాటి నుండే శ్రీనివాస్ పల్లెల్లో పేదలకి ఆరోగ్యమైన జీవితం ఇవ్వడం కోసం ఏదో ఒకటి చేయాలన్న తపన. తనని ఉన్నత చదువులు చదివేలా ముందుకు నడిపి పిల్లలమర్రి స్కూల్ లో మొదలైన తన విద్యాభ్యాసం పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ నుండి పీజీ విద్యను అభ్యసించి, ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ సాధించేలా చేసింది. శ్రీనివాస్ చేసిన పరిశోధనలకు డాక్టరేట్ పట్టా పొందినందుకు గాను మిత్రులు, ఉస్మానియా అభినందించారు..

# ఘనంగా ఆండాళ్ తిరునక్షత్ర వేడుకలు

గోదాదేవికి నవకలశ తిరుమంజన స్నపనం



**సూర్యాపేట, జూలై 28 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోదా అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతములతో తిరుమంజన స్నపనం నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించి అమ్మవారి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి, దివ్య ప్రబంధం సేవా కాలం నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిపి అన్న ప్రసాదాన్ని అందజేశారు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆలయంలో స్వామివారి, అమ్మవారి భజనలతో కోలాటములతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కార్య నిర్వహణ అధికారి ఆండాళ్ గోష్టి భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గణపతి మండపాలకు, నిమజ్జనానికి డీజే లు ఇవ్వద్దు

-సీ పీ ఆదేశాలు ఉల్లంఘించి డీజే లను ఇస్తే సీజ్ చేస్తాం..

-మండపాల నిర్వాహకులు ముందుగా అడ్వాన్సులు ఇస్తే వాపస్ ఇచ్చేయండి..


-మ్యూజిక్ సెంటర్ నిర్వహకులకు సిఐ సత్యనారాయణ గౌడ్ సూచన..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 28: (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గణేష్ మండపాలకు, నిమజ్జనానికి డిజేలకు అనుమతి లేదని, మండప నిర్వాహకులు ఎవరైనా ముందుగా డీజే లకు అడ్వాన్స్ చెల్లిస్తే తిరిగి వాపసు ఇవ్వాలని సిఐ సత్యనారాయణ గౌడ్ ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో మ్యూజిక్ సెంటర్ల నిర్వాహకులతో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో సూచించారు. ప్రతి ఒక్కరు జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలు పాటించాలన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి, బైండోవర్లు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి పట్టణానికి డిజే లు రాకుండా పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండపాల వద్ద స్పీకర్ ను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని డీజే లు పెట్టుకోవద్దని సూచించారు. అవసరమైతే నిమజ్జనం కు డప్పులను మాట్లాడుకోవాలన్నారు. నిమజ్జనంలో యువత త్రాగి న్యూసెన్స్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి గొడవలు లేకుండా వినాయక చవితిని పట్టణ, మండలంలోని గ్రామాల ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు....



**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** గరుడ పంచమి, నాగుల పంచమి సందర్భంగా కాలసర్ప దేవాలయాలలో నాగదేవతకు భక్తులతోస్వయంగా పాల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రజావాణికి వచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను తక్షణమే పరిశీలించి, శనివారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన 124 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవోతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని

జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి

సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండూ బానేష్



**బెల్లంపల్లి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలాన్పూర్ గ్రామంలో సుమారు 150 మంది జనాభా కలిగిన గిరిజన ఆదివాసులు ఉంటున్నారు. వారి గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో 20 మంది పిల్లలు చదువుకొరకు పడరాని పాట్లు పడుతున్నారూ. ఈ సందర్భంగా కొండూ బానేష్ మాట్లాడుతూ...బాలస్పూర్ లో ప్రాథమిక లేక పాఠశాలకు వెళ్లాలంటే సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచీని గ్రామానికి కాలినడకన వెళ్లి చదువుకోగా,మరికొందరు చుట్టాల ఇంటివద్ద నుండి చదువుకోవాల్సి వస్తుంది. కొంతమంది విద్యార్థులు అత్యంతరం లేక వివిధ గురుకుల పాఠశాలల్లో చేరి చదువుకుంటున్నారు. మరి కొంతమంది ఏమి చేసేదిలేక ఇంటి వద్దనే ఉంటున్నారు. నలగొండ జిల్లాలో ఒక గ్రామంలో ఒక్కరికే పాఠశాలను నిర్వహిస్తున్నారు. అటువంటప్పుడు బలాన్పూర్ లో అంతమంది విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాల లేకపోవడం చాలా బాధాకరమన్నారు. పిల్లల కష్టాలు చూసి ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ప్రాథమిక పాఠశాల తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు...

# మల్లన్న పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద



**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జూకంటి రవి, హైదరాబాదులోని తన నివాసంలో మల్లన్న పండుగ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ ప్రముఖ విప్లవ గాయని విమలక్క, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నరసింహులు, పీస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఇమ్మయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి రవి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# నేడు జరిగే విస్తృత స్థాయి సమావేశానికి సిపిఎం శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలి

సిపిఎం జిల్లా నాయకులు కృష్ణ పిలుపు...



**భువనగిరి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నేడు నిర్వహించే సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మాయ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం, స్థానిక సమస్యలపై ఉద్యమించడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో పేరుకుపోయిన సమస్యలపై ఈ సమావేశంలో కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఇతర నాయకత్వం హాజరై దశాదిశా నిర్దేశం చేస్తారని తెలిపారు.

# ఆహ్వాన పత్రికను అందజేసిన వంగపల్లి




**ఆలేరు జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో గల కైలాస పురం (రేణుక ఎల్లమ్మ ఆలయం) లో నేడు నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి గుప్తా దంపతులకు సోమవారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, వాసవి ఉపాసకులు, ఐ వి ఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వాన పత్రికను అందజేశారు....

# నేడు ప్రముఖ గజల్ కవి,తన సాహిత్యం తో అన్ని కోణాలను స్పృశించి న తెలుగు కవి


**కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య ..**

**కామారెడ్డి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ఆయన సాహిత్యంలో జ్ఞానపీఠ అవార్డు పొందిన తెలుగు రెండ వకవి.ఆయన రచించిన విశ్వాం బర అనే కావ్యానికి ఈ అవా ర్డు లభించింది. తెలుగు ఉర్దూ హిందీ సాహిత్యంలోనే కాకుం డా గజల్ ప్రక్రియ లో కూడా రచన లు చేసిన గొప్ప కవి విశ్వంబరా అనే పదం డాక్టర్ సి.నారాయణ రెడ్డి గుర్తుచేసే గ దానిలోఒకటి తెలుగు సాహిత్యం లో ఇది ఒక మైలురాయి. దీన్ని 1980లో సినారే రాసిన కావ్యం ఇది సమాజం సాంకేతికత విజ్ఞానం మానవతా విలువలు మరి యు విశ్వ మానవత గురించి సమగ్రంగా చెప్పిన మహా కావ్యం ఇందులో మనిషి ప్రయాణాన్ని భౌతిక నుండి ఆధ్యాత్మికం వరకు కవితాత్మకంగా చిత్రీకరించారు సాహిత్యంలో విశాల దృష్టితో వాస్తవికతను కలిపిన జీవన స్వరూపాన్ని ఇందులో చూపారు విశ్వంభరా అంటే విశ్వాన్ని మోయగలరని భావించే భూమి లేదా శక్తి ఇందులోని పదాలు భావాలు అంతర్జాతీయ దృశ్యతో మానవ విలువలపై దృష్టి పెట్టినది. భూమి దేవతగా విశ్వంభర భూమి మాట్లాడుతుంది బాధపడుతుంది ప్రేమిస్తుంది పిత్రు సమాజం వేద






కాలం బౌద్ధ ధర్మం భక్తి ఉద్యమాలు స్వతంత్ర పోరాటం వంటి మానవ చరిత్రను కూడా విపులీకరించారు మానవ హక్కులు స్త్రీ శ్రమ జీవితం పేదవాడి స్థానం స్త్రీ స్వేచ్ఛ కార్మికుల హక్కులు సమానత్వం వంటి అంశాలు గాఢంగా ప్రతిపాదించాయి యుద్ధం శాంతి అనుబాంబు విపత్తులు యుద్ధాల క్రూరతను నిశితంగా విమర్శించాడు శాంతికి పిలుపు ఇచ్చాడు భూమి శాంతినే కోరుతుంది విశ్వ మానతా భావం ప్రతిపలిస్తుంది మానవుడు ఎక్కడ పుడితేనేమి అతడు మానవుడే అనే భావన బలపరుస్తుంది అన్ని




అన్ని మతాలు జాతులు భాషలు అన్నీ కూడా మానవతా విలువలకే చెందుతాయని సారాంశం విశ్వాంబర నేను నీ కనురెప్పలపై మోయుచున్నాను భూమిని మోస్తున్నాను కానీ మానవుల భారాన్ని కాదు శోధనలు వృద్ధి పొందుతున్నాయి స్నేహాలు తగ్గిపోతున్నాయి మానవతా శూన్యతే ఈ శతాబ్ద మహా వ్యాధి అంటూ విశ్వాంబలలో నేటి ప్రపంచ దృక్పతాన్నిడాక్టర్ సి.నారాయణరెడ్డివ్యక్తపరిచారు సాహిత్యం కృతిమం కాదు అది ఒక సమాజాన్ని తెలుగు లో పట్టే శాస్త్రవేత్త కవితా రూపం అని సి నారాయణ రెడ్డి పేర్కొన్నారు.విశ్వాంబర ఒక ఒక సాహిత్య కార్యక్రమం మాత్రమే కాదు అది భూమి, మానవతా శాస్త్ర విజ్ఞానం సామాజిక బాధ్యత మధ్య తారతమ్యాన్ని చర్చించే దారాళ మైన తాత్విక సందేశ కావ్యం ఇది ప్రతి తెలుగువాడు చదవవలసిన గ్రంథం.

# పెండింగ్ బిల్లుల కోసం కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థుల ఆందోళన





**భువనగిరి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** పెండింగులో ఉన్న 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబుల పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8000ల కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని విద్యార్థులు భువనగిరి బాలుర ప్రభుత్వ కళాశాల నుండి ఫ్రెండ్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకే ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని ఆరోపించారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించి, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. మేస్ చార్జీలను పెంచి, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డులను వంద రోజులలోనే ఇస్తాను అని ప్రకటించిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై వేలాలు ఏరుకుంటుందని మండిపడ్డారు. ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడం తప్ప, ప్రజల బతుకులు ఏ విధంగా మార్చాలో, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం జబ్బకు సంచి వేసుకుని ఊరురా తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తే, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా నిలువునా ముంచుతుందని అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి టీఎస్ నుండి టీజీకి పేర్లు మార్చేందుకు 2700 కోట్ల రూపాయల ఖర్చుపెట్టిన గొప్ప ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. ప్రభుత్వం స్కై వర్లకు, ఫ్లై ఓవర్లకు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టేందుకు ఉంటాయి కానీ, విద్యార్థులకు ఇచ్చేందుకు చేతులు రాకపోవడం పాలక ప్రభుత్వాలకు విద్యపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోధీ రాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజిక నాయకులు బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్, తేజ్, శిరీష, మనీ, తదితరులు పాల్గొన్నారు....

# కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం ఎవరు

**అఖండ భూమి షాద్ నగర్ నియోజకవర్గం జూలై 28**

**షాద్ నగర్ జర్నలిస్టు కేపీ వాహనం దాడిపై సాగుతున్న విచారణ..!**

**ఇంతవరకు దోషులు ఎవరో తేల్చని ని వైనం..**

**ఆగ్రహిస్తున్న జర్నలిస్టు సంఘాలు..**

**పోలీసులు ఒత్తిడిలకు లొంగుతున్నారా..?**

**ఎటూ తేల్చకపోవడం పై పలు అనుమానాలు..**



**జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే కాంగ్రెస్, టిడిపి, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, ప్రజా, జర్నలిస్టుల డిమాండ్ దుండగులు వచ్చారు.. అర్ధరాత్రి వేళ మహేంద్ర తార్ జీపుని ధ్వంసం చేశారు.. దర్జాగా తమ దారిన తాము వెళ్లిపోయారు.. పోలీసులూ వచ్చారు.. తమదైన శైలిలో విచారణ చేశారు.. ఇదంతా జరిగి 15 రోజులు పూర్తయింది.. ఇప్పటిదాకా జీపు పై దాడి చేసింది ఎవరో.. ఏ కారణంతో చేశారో.. తేలలేదు. జర్నలిస్టులపై దాడులు సీరియస్ గా తీసుకుంటామని, ఇలాంటి వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వాలు చెబుతున్నాయి. కానీ పోలీసుల తీరు మాత్రం యధావిధిగా ఉంది.. జర్నలిస్టులకే ఈ పరిస్థితి ఉంటే సామాన్యుల సంగతి ఏమిటన్నది? ప్రస్తుతం ఎదురవుతున్న ప్రశ్న. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్రస్థాయి జర్నలిస్టు నాయకుడు ఎండి ఖాజాపాషా (కేపీ) ఇంటి వద్ద నిలిపిన జీపు వాహనాన్ని దుశం చేసిన ఘటనలు నేటికీ నిందితులు ఎవరో తెలవలేదు.

**ఒక్కసారి ఘటన.. తర్వాత పరిణామాలను పరిశీలిస్తే..**

**ఇదీ ఘటన..**

వార్త అదేవిధంగా హాలో షాద్ నగర్ ద్వారా నిజాలను నిర్భయంగా రాసే షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ ఇంటి వద్దకు ఈనెల 13 వ తేదీన అర్ధరాత్రి 12.07 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. ఇంటి బయట మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న అతని వాహనాన్ని వెనుక భాగం, ముందర అద్దాన్ని ధ్వంసం చేశారు. సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లింది. మరుసటి రోజు ఇది గమనించిన కేపీ 14వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రొబెషనరీ ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ నిర్వహించాడు. ఎవరిపైన అనుమానం ఉందా.. ఈ మధ్యకాలంలో ఏమేమి వార్తలు రాశారు.. పార్టీలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. కాలనీ వాళ్లతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. మీ మీద ఎవరికైనా కోపంగా ఉందా.. ఇలాంటి ఎన్నో ప్రశ్నలను సంధించారు. కేపీ తన అనుమానాలను వారికి స్పష్టంగా వినిపించారు. కట్ చేస్తే..



**చర్యలు ఎక్కడ..?**

ఈ సంఘటన విషయంలో ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు పోలీసుల ద్వారా కనిపించలేదు. సంఘటన అనంతరం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తోపాటు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ , రఘు, బిజెపి నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కార్మిక నేత పినపాక ప్రభాకర్, సిపిఎం నాయకులు ఎన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇలా చాలామంది వచ్చి పరామర్శించి వెళ్లారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కేసు విచారణ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. కానీ పోలీసులు మాత్రం ఇప్పటిదాకా దీనిపై ఎలాంటి అతిగతి లేదు. నిజాలను ఇప్పటిదాకా నిగ్గు తేల్చలేదు. అసలు పట్టణంలో ఏం జరుగుతోంది.. కేసు పురోగతి ఎందుకు ప్రశ్నార్థకమవుతుంది.. ఈరోజు వాహనంపై దాడి జరిగింది.. రేపు మనిషి పై దాడి జరిగితే పరిస్థితి ఏమిటి.. అప్పుడు కూడా ఇలాగే చూసి చూడనట్లు వదిలేస్తారా.. అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటిదాకా ఈ కేసు మిస్టరీ గానే ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అంతకుముందు కొంతమంది నాయకులు కేపీపై రాజకీయ గడ్జీ పెట్టుకున్నారు, ఇటీవల రాసిన కొన్ని వార్తలు సంచలనంగా మారాయి. ఈ నేపథ్యంలో దాడులు జరిగాయా..? లేక కేపికి ఎవరైనా వృత్తిపరంగా శత్రువులు ఉన్నారా? ఈ ఘటనకు ముందు ఏవైనా సంఘటనలు చోటుచేసుకున్నాయా లాంటి అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు వాటిలో ఫిర్యాదులు అది కూడా ఎటు తేలకుండా ఉండిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా మీడియాపై దాడులు జరుగుతున్నాయి. అదే సమయంలో కేపీపై కూడా దాడి జరిగింది ఒక కారణమైతే కక్షపూరితంగా ఎవరైనా వ్యవహరించారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఈ అంశంలో కొత్త వాదనలు అనుమానాలు వినిపిస్తుండడంతో అసలు ఈ సంఘటనకు కథా స్క్రీన్ ప్లే డైరెక్షన్ ఎవరు ఏం జరుగుతుంది ఎవరు చేస్తున్నారు అన్న వాస్తవాలు పోలీసులు నిజాలు తేల్చాలి.

## చెన్నై - సూళ్లూరుపేట EMU రైల్ సేవలను నాయుడుపేట వరకు పొడిగించండి

**కేంద్ర రైల్వే సహాయ మంత్రికి ఎంపీ వేమిరెడ్డి వినతి**



**సూళ్లూరుపేట జూలై 28 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం చెన్నై - సూళ్లూరు పేట మధ్య నడుస్తున్న %జువీఖ% రైల్ సేవలను నాయుడు పేట వరకు పొడిగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కేంద్ర రైల్వే సహాయ మంత్రి శ్రీ వీరన్న సోమన్న గారికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో సోమన్నను కలసిన ఎంపీ వేమిరెడ్డి.. నాయుడుపేటలోని సదరన్ రైల్వే ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఇచ్చిన వినతి పత్రాన్ని అందించారు. నాయుడుపేటతో సహా తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నివాసితులు, ఉద్యోగులు, వ్యాపార వ్యక్తులు మరియు సాధారణ ప్రజల విజ్ఞప్తి మేరకు చెన్నై-సూళ్లూరుపేట మధ్య నడుస్తున్న %జువీఖ% రైలు సేవలను నాయుడుపేట వరకు పొడిగించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇటీవల నాయుడుపేట ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, దాంతో కార్మికులు, విద్యార్థులు, సాధారణ ప్రజల రోజువారీ ప్రయాణ అవసరాలు పెరిగాయన్నారు. ముఖ్యంగా చెన్నైకి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం, చెన్నై మరియు సూళ్లూరుపేట మధ్య 11 ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (%జువీఖ%) రైళ్లు నడుస్తున్నాయన్నారు. నాయుడుపేటకు 20 కి.మీ దూరంలో సూళ్లూరుపేట వరకే %జువీఖ% సేవలు ముగియడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతో ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలపై ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. %జువీఖ% సేవలను నాయుడుపేట వరకు పొడిగించడం వల్ల చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి 5 లక్షల మంది జనాభాకు ప్రయోజనం చేకూరుతుందని, చెన్నై, నాయుడుపేట సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణించే శ్రామికులకు ఉపయోగమన్నారు. దాంతోపాటు అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు, కనెక్టివిటీ మెరుగుపడుతుందని వివరించారు. ఈ పొడిగింపు చెన్నై-తిరుపతి కారిడార్‌లో నాయుడుపేటకు పెరుగుతున్న డిమాండ్‌ను, వ్యూహాత్మక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సామాజికంగా ప్రయోజనకరంగా, ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో వినతిని పరిశీలించి %జువీఖ% సేవలను సూళ్లూరుపేట నుండి నాయుడుపేటకు విస్తరించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకునేందుకు సంబంధిత రైల్వే అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

## విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముద్రగడ సతీమణి పద్మావతి



**ప్రత్తిపాడు( జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో సంత మార్కెట్ రోడ్ లో ఉన్న వినాయకుని ఆలయంలో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని వర్తక సంఘం ఏర్పాటు చేసిన మృత్యుంజయ హోమం కార్యక్రమంలో ముద్రగడ సతీమణి ముద్రగడ పద్మావతి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు

## ఉపాధి హామీ పథకం ఆఫీసు పరిశీలన,,,



**సీతారామపురం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎం, సాయి ప్రసాద్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఆఫీస్ రికార్డులు పరిశీలించారు, ఈ తనిఖీలో భాగంగా ఆఫీసు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు, ఫీల్డ్ అసిస్టెంట్లు జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించి, వారికి తగిన వేతనం 307 రూపాయలకు తగ్గకుండా చూడాలన్నారు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టి ఏ, ఉపాధి హామీ పథకంలో ఏమైనా అవకతవకలు చేసి ఉపాధి శ్రామికులను ఇబ్బంది పెడితే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, వారంలో జరిగిన పనులకు ఎప్పటికప్పుడు నివేదిక ఇచ్చి ఏపీఓ గారికి సహకరించాలని కోరారు, మస్టర్లలో ఏమైనా తేడా ఉంటే పై అధికారులు సూచనల మేరకు నిలిపివేస్తానని అన్నారు, తనిఖీలు భాగంగా ఏపీవో,, ఫీల్డ్ అసిస్టెంట్లు, టి ఏ, కంప్యూటర్ ఆపరేటర్, వారితో మాట్లాడారు, ఉదయగిరిలో విధులు నిర్వహిస్తున్న ఈసీ గారు సీతారామపురం ఇంచార్జ్ ఈసీ అయినందున హాజరు కాలేదని అన్నారు, అదేవిధంగా వెలుగు ఆఫీస్, సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు,

## తెలుగు భాషాభిమానులు అక్షర పల్లకి



**బాల్కొండ నియోజకవర్గం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల్ లో ఈరోజు సోమవారం నాడు మధ్యాహ్నం వేల్పూర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రేణుక ప్రాథమిక పాఠశాల వేల్పూర్ లో కూడా అక్షర పల్లకిని ఆగస్టుమొదటి తేదీ నుండి ప్రారంభించడానికి స్వాగతించారు, వేల్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్త ప్రసాద్. సూచనలు అందజేశారు, ఏడు, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రా వత్తుపై శిక్షణ ఇవ్వడం జరిగింది, సోమవారం రోజున ఎవరు ఎక్కువ పదాలు రాస్కొస్తే వారికి బహుమతి ఉంటుందని ప్రకటించడం జరిగింది, ప్రస్తుత సమాచారం మేరకు ఆరవ తరగతి విద్యార్థులు క వత్తుకు సంబంధించి 3000 పైగా రాసినట్టు శుభవార్తలు వింటున్నాం, ఇది వారిలో జాగ్రత్త వస్తా కు ఒక సూచన అదే కావాలి మనకు, మార్పు కోసమే మనమంతా చేసే ప్రయత్నం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## భీంగల్ మండలంలో డెంగ్యూ జరాలతో



**భయాందోళనకు గురవుతున్న ప్రజలు**

**బాల్కొండ నియోజకవర్గం జూలై 28 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని రెండవ వార్డ్ లో ఒకరికి డెంగ్యూ రావడంతో వారి పరిసర ప్రాంతాలను పరిశీలించి స్ప్రేయింగ్ మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. వారి ఇంటి పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తినే ఆహారం లో కొన్ని జాగ్రత్తలు పాటించాలని వర్షాకాలంలో వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం కాబట్టి మన ఇంటి ఆవరణలో చెత్త వెయ్యొద్దని చెత్త వెయ్యడం వలన దోమలు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని దాంతో మలేరియా డెంగ్యూ వస్తాయని తెలిపారు ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బందితో వారికి అవగాహన కల్పించాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతాలను 25 ఇండ్లకు అవగాహన కల్పించడం జరిగింది తెలిపినారు. చుట్టుపక్కల ప్రాంతాలను కూడా కమిషనర్ పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆశ వర్కర్స్ ఎప్పటికప్పుడు వారిని ఆరోగ్య పరిస్థితిని సమీక్షించాలని తెలిపారు. వర్షాకాలం ఉన్నందున ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలన్నారు. మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్ శానిటేషన్ సిబ్బంది మరియు ఏఎన్ఎం ఆశా వర్కర్ మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సొంత అక్కను హతమార్చిన తమ్ముడు?

**అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు పెంజర్ల గ్రామస్తులు**

**హత్య కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలియజేసిన కొత్తూరు పోలీసులు**






**షాద్ నగర్ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ (42)కు ఇద్దరు సంతానం కూతురు రుచిత మరియు కుమారుడు రోహిత్ అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాఘవేందర్ ఒక్కగానొక్క కూతురు రుచిత తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మంచం పై చనిపోయి ఉన్నట్టు గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి రుచిత మిగతజీగా మంచం పై పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు. అయితే తమ కుమారుడు రోహిత్ ఈ దారుణానికి పడపడినట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా రోహిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో భాగంగా రోహిత్ ను వెతికి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు పోలీసులు మీడియాకు సమాచారం అందించారు. దర్యాప్తులో భాగంగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కొత్తూరు ఎస్సై తెలియజేశారు.

## సమస్యలు పరిష్కరించని ఎమ్మార్వో మాకు వద్దు

**తాడ్వాయి మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన రైతులు..**

**తాడ్వాయి ఎమ్మార్వో మాకొద్దు రోడ్డెక్కిన రైతన్నలు..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం లోని సమస్యలు పరిష్కరించండి ఎమ్మార్వో మాకు వద్దు అంటూ నినాదాలు చేస్తూ రైతులు రోడ్డెక్కిన సంఘటన కామారెడ్డి జిల్లా లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే తాడ్వాయి మండల కేంద్రంలో రజకులకు సంబంధించిన ఇనాం భూముల సమస్యపై 20 ఎకరాల భూమిని రజక రైతులకు పట్టాలు చేయాల్సింది ఉంది.దానికి సంబంధించి మండల రెవెన్యూ అధికారికి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని దీంతో విసుగు చెందిన రజక రైతులను రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయడం జరిగింది.పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఎటువంటి సమాధానం లేకపోవడంతో పట్టాలు కూడా చేయకపోగా ఆఫీస్ చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురి చేసినందుకు కారణంగా సోమవారం రోజు సహనం నశించి రెవెన్యూ అధికారికి వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించడం జరిగిందని తెలిపారు.సమస్య ఉద్దీతం కావడంతో మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో రోడ్డుపై బైఠాయించిన రైతులకు సమస్య పరిష్కారం దిశగా హామీ ఇవ్వడంతో రైతుల ధర్నా నిర్వహించడం జరిగింది.వీరి ధర్నాకు మద్దతుగా థర్డ్ వర్క్ బీఆర్ఎస్ నాయకులు నర్సింలు,బిజెపి మండల ప్రెసిడెంట్ సంతోష్ పాల్గొని రైతులకు తమ మద్దతు తెలిపారు.మద్దతు తెలిపిన వారికి రజక రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## 108 వాహనం తనిఖీ,




**సీతారామపురం. జూలై 28 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు రోగులకు సేవలు అందించే 108 వాహనాన్ని ఆత్మకూరు డివిజనల్ అధికారి పూల మోహన్ తనిఖీ చేశారు, 108 వాహనంలో ఉండే మెడిసిన్, పరికరాల పనితీరు పరిశీలించారు రోగులకు బాగా లేక ఎవరైనా కేసు వచ్చినప్పుడు త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని, వారికి చికిత్స చేసి సరైన సమయంలో హాస్పిటల్కు చేర్చాలన్నారు, సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు, తనిఖీ చేసిన సమయంలో, ఈఎంటి జి వెంకట శ్రీనివాసులు, పైలట్ జి మధు డ్యూటీ లో ఉన్నారు,

## అల్లూరు మండలం ఇందుపూర్ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**ఇందుపూర్ జూలై 28 (అఖండ భూమి న్యూస్):** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గారితో కలిసి అల్లూరు మండలం లోని ఇందుపూరు గ్రామం, ఎస్టీ కాలనీ నుండి ప్రారంభమైన "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నిర్వహించిన "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమంను ఇందుపూరు గ్రామస్తులు ఘనంగా స్వాగతించి హారతులు పట్టారు. ఇందుపూరు గ్రామంలో 40లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన సచివాలయం భవనం, 25.90 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి,శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వ నేతృత్వం లో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి స్థానికులకు వివరించడం జరిగింది.స్థానిక మరియు ప్రజా సమస్యలపై ఆరాతో పాటు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల మంజూరు పై స్థానిక ప్రజలను అడిగి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559